


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు


మంగళవారం 29, జూలై 2025 | 16 పేజీలు


అక్కడ ఎస్ఈ...



31న కరీంనగర్‌లో వీడ్కోలు
ఆగష్టు 1న వరంగల్‌లో
విందుకు ఏర్పాట్లు
డిపార్ట్మెంట్లో డివిజన్
వారీగా టార్గెట్లు
టెక్స్ టైల్ పార్క్
టెండర్లలో
గోల్‌మాల్‌కు ఆద్యుడు
మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో
విజిలెన్స్ ముందు
నిందితుడిగా..

# పైసా వసూల్



ఇక్కడ సీఈ

ఆయనకు ఇంకా మూడు రోజులే గడువు

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టె తీరు

2వ పేజీలో..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఆయన పదవీకాలం ఇంకా మూడు రోజులే గడువు.. ఈలోపు అందినంత దండు కోవడానికి పన్నాగాలు ఎన్నో వేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టే తీరు అయిన పని తో ఆ డిపార్ట్మెంట్లో అందరికీ అర్థమైంది. ఇప్పటివరకు ఇలాంటి అధికారిని చూడలేదని ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఆయన రిటైర్మెంట్ కు డివిజన్ల వారిగా టార్గెట్లు ఇచ్చి బలవంతంగా వసూలు చేస్తున్నారు. అసలు ఆయన కరీంనగర్ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో సూపరిం టెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తు న్నాడు. అలాగే హనుమకొండ జిల్లాలో చీఫ్ ఇంజనీ ర్‌గా ఇంచార్జ్ హోదాలో పనులు చక్కబెడుతున్నాడు. ఇదంతా బాగానే ఉన్నా ఆయన రిటైర్మెంట్ కరీంనగర్ జిల్లాలో 31న ప్లాన్ చేశారు. వరంగల్‌లో ఆగష్టు 1న వీడ్కోలు విందును ఏర్పాటు చేసి తన కిందిస్థాయి అధికారులకు టార్గెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.




ప్రస్తుత సమాజంలో రోజు రోజుకి చాప కింద నీరులా విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం, డ్రగ్స్ మహమ్మారి, సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. పి,ఐపిఎస్ ముందుకు కదిలారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

## "మత్తు"తో... భవిష్యత్తు చిత్తు...



- ఎస్పీ శబరీష్.పి,ఐపిఎస్
- డ్రగ్స్ రహితంగా ఏటూరునాగారం మండలాన్ని తీర్చిదిద్దాలి
- మాదకద్రవ్యాల సమాచారం అందిస్తే 10వేలు బహుమతి
- ఫోక్సో చట్టంపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచన
- రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి విధి..
- అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని హితవు..
- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కద్దని సూచన...

2వ పేజీలో...

## వైద్యం వికటించి బాలింత మృతి

2 లో..

ఓ వైపు మావో వారోత్సవాలు..

## మరో వైపు వ్యతిరేఖంగా పోస్టర్‌లు

మావోయిస్ట్‌లకు వ్యతిరేఖంగా వెలసిన పోస్టర్‌లు..



- అటవీ గ్రామాల్లో కలకలం రేపిన వాల్ పోస్టర్‌లు
- జనజీవన స్రవంతిలో కలిసి ప్రజల అభివృద్ధికి తోడ్పడాలి
- కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవనంలో కలవాలి - మావోయిస్ట్ ఆత్మ పరిరక్షణ ప్రజాఫంట్ పేరుతో వెలిసిన పోస్టర్‌లు

2లో...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ గ్రామాలలో మావోయిస్ట్‌లకు వ్యతిరేఖంగా వెలసిన పోస్టర్‌లు కలకలం రేపాయి. మావోయిస్ట్‌ల ఆత్మ పరిరక్షణ ప్రజాఫంట్ పేరుతో వాల్ పోస్టర్‌లు వెలిశాయి. జిల్లాలోని పలిమెల మండలంలోని ముకునూరు, నీలంపల్లి, బూరుగు గూడెం, సర్వాయిపేట గ్రామాల్లో వాల్ పోస్టర్‌లను వెలిశాయి. సిద్ధాంతాల కోసం అటవీ బాట పట్టిన అన్నలు, అక్కలు నమ్మిన సిద్ధాంతాలు సామాన్యులకు ఆశాకిరణం ఎప్పుడైందన్నారు. ఇకనైనా కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన విధానంలో కలవాలని వాల్ పోస్టర్‌లో పేర్కొన్నారు.

# “మత్తు“తో... భవిష్యత్తు చిత్తు...

ఎస్పీ శబరీష్.పి,ఐపిఎస్.

*డ్రగ్స్ రహితంగా ఏటూరునాగారం మండలాన్ని తీర్చిదిద్దాలి*

*మాదకద్రవ్యాల సమాచారం అందిస్తే 10వేలు బహుమతి*

*ఫోక్సో చట్టంపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచన*

*రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి విధి..*

*అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని హితవు..*

*సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కద్దని సూచన...*

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,




ప్రస్తుత సమాజంలో రోజురోజుకి చాప కింద నీరులా విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం, డ్రగ్స్ మహమ్మారి, సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్.పి,ఐపిఎస్ ముందుకు కదిలారు.ఈ క్రమంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో సోమవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశానుసారం ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్ సూచనలతో ఏటూరునాగారం ఎస్హెచ్ఓ రాజ్ కుమార్ ప్రజల భద్రత, భరోసా కొరకు“అభయ మిత్ర“ అనే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం క్రింద ప్రజలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి యువతను భాగస్వాములుగా చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి., ఐపిఎస్ హాజరైనారు.తల్లిదండ్రుల ఆశయాన్ని వమ్ము చేయ వద్దు.. గ్రామాలలో అక్రమంగా ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను సరఫరా చేసినా, ఉపయోగించిన, విక్రయించినా అటువంటి వారి గురించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజే యాలని అన్నారు. సమాచారం అందించిన వారికి పోలీస్ శాఖ తరపున 10,000 రూపాయలు బహుమతి ఇవ్వబడుతుందని అలాగే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.మాదకద్రవ్యాల అలవాటుతో యువత భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎస్పీ శబరిష్.పి, ఐపిఎస్ అన్నారు.గంజాయి, ఇతర మాదకద్ర్యాల వినియోగం వల్ల యువత పెడదోవ పడుతున్నారని, భావి భారత పౌరులుగా ఎదగాల్సిన వారి బంగారు భవిష్యత్తు మాదకద్రవ్యాల మత్తులో చిత్తవుతోందని ఆవేదన చెందారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంతమంది యువత మత్తు పదార్థాల కు అలవాటుపడుతున్నారన్నారు ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. ఫోక్సో చట్టంపై యువత అవగాహన కలిగి ఉండాలి.యుక్త వయసులో తెలిసి తెలియక చేసే తప్పులకు యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్పీ తెలిపారు.యువతీ యువకులను ఉద్దేశించి, యువతకి ఫోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారికి ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి.ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్పీ అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు తమ గ్రామాల పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి పోలీస్ లకు సమాచారం అందించాలని సూచించారు.సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కద్దు.. ప్రజలు సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. అదే విధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి లోన్ ఇస్తామని చెప్తే నమ్మి మోసపోవద్దని, మీ వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పకుండా తగిన భద్రత పరంగా మీరు ఖాతా కలిగి యున్న బ్యాంకులను సంప్రదించాలని తెలియజేసినారు.అదేవిధంగా ప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ఆస్కారం ఉందని, అందువలన ప్రజలు సైబర్ క్రైమ్ నేరస్తుల బారిన పడకుండా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువతి యువకులు ముఖ్యంగా తెలియని నెంబర్ ల నుండి వీడియో కాల్స్ వస్తె స్పందించవద్దని సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తద్వారా తాము కోల్పోయిన డబ్బును తిరిగి పొందడానికి ఆస్కారం ఉంటుందన్నారు.బెట్టింగ్ జూదాల మాయలో పడొద్దు..ఈ మధ్య కొంత మంది యువకులు క్రికెట్ బెట్టింగ్ బారిన పడి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, కాబట్టి యువత బెట్టింగ్, జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్ లలో పాల్గొనడం ద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నభిన్నం అవుతాయ ని, కాబట్టి ఎవరు కూడా బెట్టింగ్, జూదం వంటి వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఎవరైనా జూదం నిర్వహించిన బెట్టింగ్ లు నిర్వహించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్. పి,ఐపిఎస్,చీఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్,ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్,ఏటూరునాగారం ఎస్హెచ్ఓ రాజ్ కుమార్, విలేజ్ పోలీస్ ఆఫీసర్స్,ఏటూరునాగారం మండలంలోని అన్ని గ్రామాలలో యాంటీ డ్రగ్ కమిటీలలో పనిచేస్తున్న సభ్యులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఓ వైపు మావో వారోత్సవాలు..

# మరో వైపు వ్యతిరేఖంగా పోస్టర్‌లు

- మావోయిస్టలకు వ్యతిరేఖంగా వెలసిన పోస్టర్‌లు..
- అటవీ గ్రామాల్లో కలకలం రేపిన వాల్ పోస్టర్‌లు
- జనజీవన స్రవంతిలో కలిసి ప్రజల అభివృద్ధికి తోడ్పడాలి
- కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవనంలో కలవాలి
- మావోయిస్ట ఆత్మ పరిరక్షణ ప్రజాఫంట్ పేరుతో వెలిసిన పోస్టర్‌లు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ గ్రామాలలో మావోయిస్టలకు వ్యతిరేఖంగా వెలసిన పోస్టర్‌లు కలకలం రేపాయి. మావోయిస్టల ఆత్మ పరిరక్షణ ప్రజాఫంట్ పేరుతో వాల్ పోస్టర్‌లు వెలిశాయి. జిల్లాలోని పలిమెల మండలంలోని ముకునూరు, నీలంపల్లి, బూరుగు గూడెం, సర్వాయిపేట గ్రామాల్లో వాల్ పోస్టర్‌లను వెలిశాయి. సిద్ధాంతాల కోసం అటవీ బాట పట్టిన అన్నలు, అక్కలు నమ్మిన సిద్ధాంతాలు సామాన్యులకు ఆశాకిరణం ఎప్పుడైందన్నారు. ఇకనైనా కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన విధానంలో కలవాలని వాల్ పోస్టర్‌లో పేర్కొన్నారు. ఆత్మ సంతృప్తి లేని ఆత్మ గౌరవంతో ముందుకు పోతున్న 40ఏండ్ల ఉద్యమ బాట ప్రజాదరణ లేక మోడు బారిన బీడు భూమి లాగా అయ్యిందన్నారు. ఆయుధాలు వద్దు..ప్రజా మార్గమమే ముద్దు అంటు పోస్టర్‌లలో పేర్కొన్నారు. మావోయిస్టల మేధాస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు.

## వైద్యం వికటించి బాలింత మృతి

–ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ధర్నా

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుడి నిర్లక్ష్యంతో నిండి ప్రాణం బలైపోయిన విషాదకర సంఘటన సోమవారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, భర్త తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని సీరోలు మండలం కాంపెల్లి శివారు పలుగుబోడు తండాకు చెందిన బోడ పద్మ(25) భర్త కుమార్ గర్భవతి అయినప్పటి నుండి ప్రైవేట్ ఆసుపత్రిలోనే చెకప్‌లు చేయిస్తూ వస్తున్నారు. కాగా ఈ నెల 27న ప్రసవానికై మున్సిపాలిటిలోని ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చారు. సాయంత్రం సదరు ప్రైవేట్ వైద్యుడు ప్రసవం చేయగా ఇద్దరు కవలలు జన్మించారు. సోమవారం సాయంత్రం 3.50గంటలకు బాలింత పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపి పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళన గురై ఏం చేయాలో తోచక ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలోనే బాలింత సుమారు 4గంటల సమయంలో మృతిచెందినట్లు వైద్యుడు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. డాక్టర్ నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



# పైసా వసూల్

**ఆయనకు ఇంకా మూడు రోజులే గడువు**

**దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టె తీరు**

**అక్కడ ఎస్‌సీ... ఇక్కడ సీఈ**

**31న కరీంనగర్‌లో వీడ్కోలు**

**ఆగష్టు 1న వరంగల్‌లో విందుకు ఏర్పాట్లు**

**డిపార్ట్మెంట్లో డివిజన్ వారీగా టార్గెట్లు**


**టెక్స్ టైల్ పార్క్ టెండర్లలో గోల్‌మాల్‌కు ఆద్యుడు**

**మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో విజిలెన్స్ ముందు నిందితుడిగా**

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఆయన పదవీ కాలం ఇంకా మూడు రోజులే గడువు.. ఈలోపు అందినంత దండు కోవడానికి పన్నాగాలు ఎన్నో వేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టే తీరు అయిన పని తో ఆ డిపార్ట్మెంట్లో అందరికీ అర్థమైంది. ఇప్పటివరకు ఇలాంటి అధికారిని చూడలేదని ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఆయన రిటైర్మెంట్‌కు డివిజన్ల వారిగా టార్గెట్లు ఇచ్చి బలవంతంగా వసూలు చేస్తున్నారు. అసలు ఆయన కరీంనగర్ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే హనుమకొండ జిల్లాలో చీఫ్ ఇంజనీర్‌గా ఇంచార్జ్ హోదాలో పనులు చక్కబెడుతున్నాడు. ఇదంతా బాగానే ఉన్నా ఆయన రిటైర్మెంట్ కరీంనగర్ జిల్లాలో 31న ప్లాన్ చేశారు. వరంగల్‌లో ఆగష్టు 1న వీడ్కోలు విందును ఏర్పాటు చేసి తన కిందిస్థాయి అధికారులకు టార్గెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన కింది స్థాయి డివిజనల్ ఇంజనీర్లు టార్గెట్లకు ఒప్పుకోకుండా ముఖం చాటేస్తున్నట్టు తెలిసింది. ఒక్క పెళ్లికి రెండు ముహుర్తాలు పెట్టి పెండ్లీ, రిసెప్షన్ ఏర్పాటు చేసి కిందిస్థాయి అధికారుల నుండి డబ్బులు గుంజడం అధికారుల మధ్య చర్చనీయాంశమైంది. అసలు ఆయన కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయి అధికారి. హనుమకొండలో కేవలం ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ మాత్రమే. చీఫ్ ఇంజనీర్ తీరును ఆయన సిబ్బంది చిదరించి కున్నట్లు ఆ శాఖలో గుసగుసలు వెల్లువెత్తాయి. ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా హనుమకొండలో ఇన్చార్జ్ చీఫ్ ఇంజనీర్‌గా ఆయన పదవిలో కొనసాగుతున్నా రోజులలో ఆయన మీద ఎన్నో పనులలో గోల్‌మాల్ జరిగినట్టు చర్చ నడుస్తున్నది. టెక్స్టైల్ పార్క్ టెక్స్టైల్ పార్క్ పనులలో ముగ్గురు టెండర్లను పాల్గొన్నారు. టెండర్లు పాల్గొన్న ముగ్గురిలో ఇద్దరినీ డిస్క్ క్వాలిఫై చేసి ఒక్కరికి అట్టి పనులు కట్ట చెప్పినట్టు వార్తలు ఉన్నాయి. ఎక్కువ కమిషన్ ఇచ్చిన వారికి అట్టి టెండర్లు కట్టబెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. మిడ్ మానేరు పనులలో నిందితుడు.. కరీంనగర్ జిల్లాలో మిడ్ మానేరు పనులలో ప్రధాన నిందితుడిగా విజిలెన్స్ అధికారులు ముందు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. మిడ్ మానేరు పల్లెలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే రీవాల్యుయేషన్ వేసి కొత్త కాంట్రాక్టకు పనులు అప్పజెప్పినట్లు వదంతులు ఉన్నాయి. బడా కాంట్రాక్టర్ వద్ద అధిక ముడుపులకు బలవంతం.. తాను ఉద్యోగరీత్యా పదవి విరమణ చేయనున్న రిత్యా తనకు పారితోషకంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వార్తలు ఉన్నాయి.

### 104. 92 కోట్ల పనులే మాయం...

ఏకంగా హన్మకొండ జిల్లా కు సంబందించిన ఒక ఈ ఈ కి 104.92కోట్ల పనులు చేయాలనీ జిఓఉంది. అట్టి ఈ ఈ ఆ పనులకు కమిషన్ తక్కువ ఇస్తున్నాడని జనగాం జిల్లాకి చెందిన ఈఈకి పనులు బదులాయించారు. 2022 లో అట్టి పనుల్లో ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ బాగానే ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారిని వివరాలు అడగ గా అందుబాటులోకి రాలేదు. మీటింగ్ లో ఉన్నాను అని రెండు రోజుల నుండి దాటావేస్తున్నారు.


GOVERNMENT OF TELANGANA

IRRIGATION & CAD (PROJECTS-III) DEPARTMENT

BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA

DR. RAJAT KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

## లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించిన కొమ్మూరి

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బాణాపురంలోని రాజీవ్ నగర్ (కోతుల వారు) మర్రికుక్కల రామచంద్రం కు రూ.20వేలుఅవేటి జయమ్మ కు రూ.50వేలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయంను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ..కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు గాదెపక రామచంద్రం, వంగల కళ్యాణి, బోట్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, దిశా సభ్యులు బక్క శ్రీనివాస్, అలేటి సిద్దిరాములు , చలపతి రెడ్డి, వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారు ప్రవీణ్ కుమార్, మల్లారెడ్డి, స్టాలిన్, ముజ్జు,గిరి, అజమ్, మధు, కాంగ్రెస్ నాయకులు మురళి, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాజు, అరవింద్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

*నర్మెట, జూలై 28 ప్రభాతవార్త:*



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు బి ర్ఎస్ నాయకులు సోమవారం లబ్ధిదారులతో కలిసి భూమి పూజలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని, కార్యకర్తలు ఆ దిశగా దూసుకెళ్లాలని మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నక్కల రవి కోరారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, గడ్డం మల్లేష్, బండ విజయ్, పులి సురేష్, కొలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

*బచ్చన్నపేట, జూలై 28 ప్రభాతవార్త :*

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అని కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లి, పడమటికేశ్వపూర్ గ్రామాలలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీ లను నెరవేరుస్తుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర దేవస్థానం చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి ౹, మాజీ ఎంపిటిసి మసుద్, మాజీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్డి మండల సీనియర్ నాయకుడు జంగిటి విధ్యానాద్, సినియర్ నాయకులు అంబాల అగయ్యాగౌడ్, జిల్లెల్ల దాయకర్ రెడ్డి, దర్రం నరేష్, బత్తిని వెంకట్ గౌడ్, కుందాన మల్లేషం, వేముల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వాయర్ ను సందర్శించిన మారజోడు రాంబాబు

*రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :*



స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం డిఇ శ్రవణ్ కుమార్, ఏఈ వెంకన్నతో కలిసి బొమ్మకూర్ రిజర్వాయర్ను సందర్శించారు. ఈ సందర్భంగా మల్లన్నగండి నుండి వచ్చే పంపింగ్ పరిశీలించి బొమ్మకూరు రిజర్వాయర్ ఓటి నుండి మేకలగట్టు, మంగళిబండ తండకు వచ్చే కెనాల్ కాలువను పరిశీలించారు. ఈకాల్వకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెరువులు నింపడం, రైతులు వేసుకున్న పంటల కోసం నీళ్లను వదలడం జరిగిందన్నారు. రిజర్వాయర్ కాటువలో సుమారు నాలుగు కిలో మీటర్ మేర తురగ, నాసు పెరిగిపోవడం వలన నీళ్లు పారడం లేదని, బొమ్మకూరు మోరి దగ్గర కల్వర్టు (తపాస్ పాస్ ) వద్ద నీళ్లు వృధాగా వెళుతున్నాయని, ఈ విషయాన్ని డిఈ, ఏఈ లతో చర్చించడం జరిగిందన్నారు. ఈవిషయాన్ని కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి ఉన్నటువంటి తుంగను, నాసును, మట్టిని తీసి రైతులకు పంట కాలువ ద్వారా నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారితోపాటు రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ సర్పంచ్ కొంకీస్ ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నారగోని కుమార్. రైతు నాయకుడు తూడి మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ అధ్యయన వేదిక

**సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ ఎస్ ఎఫ్) ధర్మస్థల**

**ఘటనపై ప్రతి ఒక్కరూ స్పందించాలి**

**బాధ్యులను కఠినంగా శిక్షి ంచాలి**

**చార్వాక ఎస్ ఎస్ ఎఫ్**

*జూలై 28, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

సోమవారం నాడు హనుమకొండ జిల్లా కేంద్రంలోని హనుమకొండ జిల్లా గ్రంధాలయంలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మరియు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సైంటిఫిక్ స్టడీ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చారువాక హాజరై మాట్లాడుతూఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంద అన్నారు.గతంలో అక్కడ స్వచ్ఛతా (పారిశుద్ధ్య) కార్మికుడిగా పనిచేసిన వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి 1995 నుండి 2014 మధ్య అనేక మంది మహిళలు, చిన్నారుల మృతదేహాలు అక్కడ బలవంతంగా ఖననం చేయబడ్డాయని ఆ దారుణాలు చూడలేక తను అక్కడ నుండి పారిపోయి దూరంగా ఉన్నానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దారుణ ఘటనలో వంద మందికి పైగా హత్యకు గురయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్ని నేరాలు జరిగిన క్రమంలో స్థానిక పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పసిగట్ట లేకపోయారు అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విచారణ స్వతంత్రంగా జరగాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఇందులో కొంతమంది పైన లైంగికదాడులు జరిగినట్టుగా ఫిర్యాదు చేసిన వ్యక్తి ఆరోపించారు. ఇంత పెద్ద సంఘటన జరిగిన నేపథ్యంలో ఘటనకు కారణమైన వారిని గుర్తించి శిక్షి ంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఎస్ ఎస్ ఎఫ్ డిమాండ్స్ :1. నిష్పక్షపాతమైన ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఐ టి) ఆధ్వర్యంలో అన్ని కోణాలనూ పరిశీలిస్తూ, బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి.2. ఫోరెన్సిక్ మరియు డీఎన్ఏ పరీక్షలు పూర్తి స్థాయిలో నిర్వహించి, బాధితుల గుర్తింపు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి.3. ఆ సంఘటనలను దాచిపెట్టేలా ప్రయత్నించిన వ్యవస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.4. సనాతన వ్యవస్థల లోపాలను వెలుగులోకి తేవడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించి దర్యాప్తు జరగాలి. 5. బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం, పునరావాసం, ప్రభుత్వ పరంగా మద్దతు లభించాలి.ళీళీనీ తరఫున ప్రజలకు విజ్ఞప్తి:భక్తి అనేది కేవలం వ్యక్తిగత ఆచరణగా ఉండాలి తప్ప మన భవిష్యత్తును అంధకారంలో నెట్టే విధంగా ఉండరాదు. భక్తి పేరుతో సామాజికంగా, ఆర్థికంగా, శారీరకంగా దోపిడీకి గురి కావద్దని భక్తి అనేది కేవలం వ్యక్తిగత అభిప్రాయంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె ప్రశాంత్ మరియు పెండ్యాల స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.




## 30న మానుకోటకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి రాక

*మహబూబాబాద్ టౌన్,జూలై28,ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ నెల 30న మహబూబాబాద్‌కు వస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు వల్లపు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్తానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా జిల్లాల పర్యటనలో భాగంగా మహబూబాబాద్‌కు వస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం మీదుగా కురవి చేరుకొని వీరభద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహబూబాబాద్‌కు చేరుకొని కురవి గేట్ నుండి ముత్యాలమ్మ గుడికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని చత్రపతి శివాజి విగ్రహ నుండి వి.ఆర్.ఎన్‌గార్డెన్‌కు చేరుకొని సమావేశంలో పాల్గొననున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ఆయా మండలాల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్‌శర్మ, మాజీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, పార్టీ నాయకులు చీకటి మహేష్, సుదీర్‌రెడ్డి, అజయ్, సందీప్, నరేష్, రవి, పద్మ, బాలునాయక్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో గ్రీన్‌ఇండియా మిషన్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై28,ప్రభాతవార్త:*



మున్సిపాలిటి పరిధిలో శ్రీచైతన్య పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రొగ్రాం లో భాగంగా సోమవారం గ్రీన్‌ఇండియా మిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల ఉద్యానవన పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ పాల్గొని ప్రకృతిలో చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి మానవాళిని రక్షించే ప్రక్రియ మొక్కలు నాటడంపై ఇచ్చే అవగాహన ఎంతో అభినందనీయం అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్‌పై జరిగిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. శ్రీచైతన్య స్కూల్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా, నీటిని వృదాచేయకుండా, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ తదితరు అంశాలపై పాఠశాలలో పూర్తిస్థాయి అవగాహన ఇస్తున్నామన్నారు. ఈ సందర్భండా డైరెక్టర్ శ్రీవిద్య విద్యార్థులను, ఉపాద్యాయులను, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావు, పార్వతి, గౌతమిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధార్, శ్రీలక్ష్మి, డీన్ నరేష్, మల్లేశం, ప్రవళిక, షాహనాజ్, మురళి, సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పైలేరియా వ్యాది నియంత్రణకై సహకరించాలి

*గార్ల,జూలై28,ప్రభాతవార్త:*

పైలేరియా వ్యాదిని పూర్తిస్థాయిలో నివారించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సి డాక్టర్ శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బోదకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యాది నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆగస్టు 10నుండి 23వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఎత్తు, వయసును బట్టి గ్రామాల వారిగా నియమించిన ఆరోగ్య కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది ద్వారా పైలేరియా మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్, వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.




## చికిత్స కోసం 2లక్షల 50వేల ఎల్ఓసీ అందజేత

**-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబీకులు**

*మహాముత్తారం, జూలై 28, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన అనుముల లక్ష్మీకి 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. అనుముల లక్ష్మి అనారోగ్యంతో వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి శ్రీధర్‌బాబు విషయాన్ని తులపడంతో సిఎంఆర్ఎఫ్ ద్వారా వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేపించి ఇప్పించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. చికిత్స కోసం ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్‌బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మలేరియా నిర్మూలనలో జిల్లా ఆదర్శం

**మూడు రోజుల శిక్షణకు డాక్టర్ ఉమాదేవి**

*భూపాలపల్లి, జూలై28, ప్రభాతవార్త*



మూడు రోజుల పాటు డిల్లీలో జరిగే శిక్షణ మరియు అవగాహన కార్యక్రమంకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమాదేవి వెళ్లారు. ఈనెల 28 నుండి 30 వరకు న్యూడిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే మలేరియా నిర్మూలనపై జిల్లా వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంకు డాక్టర్ ఉమాదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంను నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్, టిసీఐ ఫౌండేషన్ ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. దేశంలో 2027 నాటికి జీరో మలేరియా లక్ష్యాన్ని సాధించేందుకు, మలేరియా నివారణ, నియంత్రణపై అధికారులకు సమగ్ర విజ్ఞానం అందించటం కోసం ఈ అవగాహన కార్యక్రమం దోహదపడుతుంది. కాగా ఈ కార్యక్రమంను డైరెక్టర్ డా తనుజైన, అదనపు డైరెక్టర్ డాక్టర్ పిజె భూయన్ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్రం తరపున డాక్టర్ ఉమాదేవితో పాటు మరో ఇద్దరు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మలేరియా నియంత్రణకు విశేష పురోగతి సాధించటంతో పాటు మలేరియా నిర్మూలనకు ఆదర్శంగా నిలిచినందున డైరెక్టర్ తనుజైన్ అభినందించినట్లు డాక్టర్ ఉమాదేవి తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్‌కు ఘన సన్మానం

*కాళేశ్వరం, జూలై 28, ప్రభాతవార్త*



కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఇర్షాద్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు సోమవారం శాలువాతో ఘనంగా సన్మానిం చారు. మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన ఇర్షాద్ కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకం అవడం పట్ల వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహదేవపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుందర్, యూత్ కాంగ్రెస్ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పులకించిన కాళేశ్వర క్షేత్రం

**-శివ నామస్మరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు**

**-క్యూలైన్‌లో బారులు తీరిన భక్తజనులు**

**-శివసత్తుల పూనకాలతో పులకించిన గోదావరి**

**-సోమవారంతో విశేష పూజలందుకున్న స్వామి వారు**

*కాళేశ్వరం, జూలై 28, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని శ్రావణ మాసం మొదటి సోమవారం కావడంతో ఆయా ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి తరలి వచ్చారు. శ్రావణ సోమవారం స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు తమ కోర్కెలు తీర్చుకునేందుకు వేకువ జామునే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాళేశ్వరం చేరుకోగానే నేరుగా త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు అచరించి గోదావరి మాతకు పూజలు నిర్వహించారు. గోదావరితో శివసత్తుల పూనకాలతో, ప్రత్యేక పూజలతో గోదావరి వద్ద సందడిగా మారింది. పుణ్యస్నానాలు ఆచరించిన తరువాత ఆలయానికి చేరుకొని క్యూలైన్‌లో నిలబడి స్వామి వారి దర్శనాన్ని చేసుకొని, శుభానంద దేవీ ఆలయం వద్ద కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆది ముక్తీశ్వరాలయంలో ఆది ముక్తీశ్వర స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. సోమవారం సుమారు 3వేల నుండి 5వేల వరకు భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

## ఏఎంసీ చైర్‌ఫర్సన్ దంపతులకు ఘన సన్మానం

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*




కాటారం మండల ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా కాటారం మార్కెట్ ఛైర్‌ఫర్సన్‌గా నియామకమైన పంతకాని తిరులమ-సమ్మయ్య దంపతులను సోమవారం శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారికి ఫర్టిలైజర్స్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, రాజేందర్, ప్రచార కార్యదర్శి నిడిగొండ చెన్నకేశవ్, గట్టు రమేష్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చీటూరి మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కాటారంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ దంపతులు పంతకాని తిరుమల-సమ్మయ్య హజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల అండదండలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అంతకముందు కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో టాపాసులు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పలువురు మహేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, డైరెక్టర్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, రాష్ట్ర నాయకులు విలాస్ రావు, కామిడి వెంటక్ రెడ్డి, పసుల మొగిలి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-కాళేశ్వరం ప్రొహిబిషనరీ ఎస్సై రాజశేఖర్**

**-కాళేశ్వరం బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన**

*కాళేశ్వరం, జూలై 28, ప్రభాతవార్త*



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కాళేశ్వరం ప్రొహిబిషనరీ ఎస్సై రాజశేఖర్ అన్నారు. సోమవారం కాళేశ్వరం బస్టాండ్ కూడలిలో సైబర్ నేరాల పట్ల సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దిన దినం సైబర్ నేరాల భారిన పడి ఎంతోమంది అమాయకులు సోమ్మును కోల్పోతున్నారని అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి తమ వ్యక్తిగత వివరాలు అడిగితే తెలుప వద్దని, వెంటనే సంబంధిత పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఎప్పటికప్పుడూ సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగిస్తూ అమాయక ప్రజల వద్ద నుండి నిలువునా దోచుకుంటున్నారని పేర్కోన్నారు. కావున యువత, ఉద్యోగులు, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో పాటు పరిచయస్తులందరికీ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల మోసపోతే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కిరణ్ గౌడ్ కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్ గౌడ్(కేదారి) రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో కిరణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కిరణ్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని కోరారు. పుట్ట మధు వెంట బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, జక్కు శ్రవణ్ తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ 1 డిపో గౌరవ అధ్యక్షులుగా ఏనుగుల మానస రాంప్రసాద్

జూలై 28, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ : సోమవారం ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ 1 డిపో గౌరవ అధ్యక్షులుగా 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ఎన్నికయ్యారని రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్యలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ 1 డిపో కమిటీ మరియు రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో డిపో గౌరవ అధ్యక్షులుగా 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ను ఎన్నుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా మానస రాంప్రసాద్ లను శాలువాతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసీ బీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పాటుపడాలని, అదే విధంగా బీసీ సంఘం అభ్యున్నతి కోసం



పాటుపడాలని వారు కోరారు. ఈ సమావేశంలో వరంగల్ రీజినల్ ముఖ్య సలహాదారుడు ఎం. ఎస్. రావు, రీజినల్ సెక్రటరీ మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, వరంగల్ 1 డిపో చీఫ్ అడ్వైజర్ రాతిపెల్లి సాంబయ్య, డిపో సెక్రటరీ పోతరాజు రమేష్, ప్రెసిడెంట్ దుంపేటి యాదగిరి, గట్టు మాధవి, మిట్టపెల్లి సవిత, సుతారి ప్రభావతి, నెల్లుట్ల కవిత సంతోష్ కుమార్, దేవరుప్పుల జలంధర్, దూడం పున్నం చందర్, గ్యారేజ్ సెక్రటరీ శ్రీపాల్, కొండే శ్యామ్, గండికోట సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం డిమాండ్

జూలై 28, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ : పరకాల డిపో టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం రోజు పరకాల గౌడ సంఘం ఆవరణలో అత్యవసర సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, రీజనల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ 2021, 2025 పే స్కేలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి డిమాండ్ చేశారు. శివరాత్రి దుర్గయ్య మాట్లాడుతూ పరకాల డిపో గేటు వద్ద మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. బీసీ ఉద్యోగులందరూ తమ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విధి నిర్వహణలో భాగంగా ప్రయాణంలో ఒక ప్రయాణికుడి



కి ప్రాణాలు కాపాడి సేవ చేసిన కండక్టర్ టి. శోభ,ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ కే ప్రభాకర్, సెక్రటరీ అల్లి భీమన్న, దేవేందర్, ఎం స్వప్న, పి రాధిక, పలువురు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కబంధహస్తాలలో చిక్కుకున్న చదువు

జూలై 28, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :సోమవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హనంకొండ ప్రెస్ క్లబ్లో యూనివర్సిటీ పేపర్ లీకేజ్ సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సినిమా దర్శక నిర్మాత నటుడు పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ఈరోజు ఎక్కడ చూసిన పేపర్ లీకేజ్ అనేది సర్వసాధారణంగా మారిందని ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పేపర్ లీక్ అవ్వడం ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ విద్యార్థుల పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం అంటే ఈ సమాజాన్ని నాశనం చేయడమే అని అన్నారు. కార్పొరేట్ కబంధహస్తాలలో ఈరోజు విద్య ఇరుక్కొని పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సేవా రంగంగా ఉండాల్సిన విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చారని మండిపడ్డారు. తన సినిమాని ప్రజలు, కవులు, కళాకారులు, మేధావులు, నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో చూసి విజయవంతం చేయాలని ఆర్ నారాయణ మూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి మాట్లాడుతూకలమ్మ తల్లి ముద్దుబిడ్డ సామాజిక అసమానతలపై, విద్య, వైద్యం, క్లాసిఫికేషన్, క్యాస్టిఫికేషన్ అంశాలపై తన జీవితాన్ని సినిమా రంగానికి అంకితం చేసి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సినిమా రూపంలో ప్రభుత్వ



విధానాలను ఎండగడుతూ వెండితెరపై దశాబ్దాలుగా మన జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టు చూపిస్తూ ప్రస్తుతం... కార్పొరేట్ కబంధహస్తాలలో చిక్కుకున్న చదువు చదువుకునే రోజుల నుండి చదువు కొనుక్కునే పరిస్థితులను వివరిస్తూ వారు చిత్రాన్ని రూపొందించడం జరిగిందని ఇది కేవలం సినిమా మాత్రమే కాదని విద్యార్థుల జీవన పరిణామ క్రమంలో వర్సిటీలోఎదురయ్యే సమస్యలను కళ్ళ కట్టినట్లు ఈ సినిమాలో చూపించడం జరిగిందని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, కవులు, కళాకారులు సినిమాను ఆదరించి వీక్షి ంచి ప్రమోట్ చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు, సిపతి వినయ్.పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ.పిడిఎస్యు యూనివర్సిటీ అధ్యక్షుడు విజయ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయకులు వినయ్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

జూలై 28. (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :29 7 2025 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్యే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సన్మానం

భువనగిరి రూరల్ జూలై 28 (ప్రభాతవార్త) :యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన క్రీడాకారులు జులై 26న హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని గోల్డ్,సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సోమవారం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనంగా సన్మానించారు

## చిర్ర సాయిలు గౌడ్ కు నివాళులర్పించిన మోకుదెబ్బ గౌడ సంఘం నాయకులు

జూలై 28, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :సోమవారం హన్మకొండ జిల్లా గోపా అధ్యక్షులు కేయూ ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్ తండ్రి చిర్ర సాయిలు గౌడ్ సోమవారం ఉదయం హార్ట్ స్ట్రోక్ రావడంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామానికి వెళ్లి చిర్రా రాజు గౌడ్ ను పరామర్శించి సాయిలు గౌడ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్,వరంగల్ జిల్లా గోపా నాయకులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, నకిరేకంటి కృష్ణ, బొమ్మగాని శ్యామ్ గౌడ్, బూర గాంధీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## హనుమకొండ జిల్లా నాణ్యతా సమన్వయకర్త (ఏఎం ఓ)కు జాతీయ విద్యా విధాన ఉత్సవానికి ఆహ్వానం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 28 : స్థానిక స్థానిక హనుమకొండ జిల్లా ఏ ఎం ఓ గా పనిచేస్తున్న డా. బందారు మన్మోహన్ ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వారు జులై 29, 2025 న న్యూఢిల్లీలోని బహుళ ప్రజా సమావేశాల కేంద్రం భారత్ మండపం, ఐటీపీఓ, ప్రగతి మైదాన్లో నిర్వహించనున్న "అఖిల్ భారతీయ శిక్షా సమాగం 2025" కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం జాతీయ విద్యా విధానం (నేప్) 2020 అమలుకు ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించబడుతోంది.



ఈ కార్యక్రమానికి భారత ప్రధాని మరియు కేంద్ర విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారలు హాజర వుతారు. డా. మన్మోహన్ గారు గతంలో ఎస్ సి ఈఆర్ టి, తెలంగాణలో ఫ్యాకల్టీగా పనిచేసి, బోధన, శిక్షణ, మరియు విద్యా సాంకేతికత అభివృద్ధిలో విశేషంగా సేవలందించారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా ఏఎం ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సైకాలజీలో పీజీ, గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ డిప్లొమాలు, గౌరవ డాక్టరేట్ పొందిన ఆయనకు 25 సంవత్సరాల బోధనానుభవం ఉంది. సైబర్ భద్రత రాష్ట్ర సమన్వయకర్త, మోటివేషనల్ స్పీకర్ పలు కార్యక్రమాలలో రాష్ట్ర స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్నతలో కన్వకే 2023లో దేశవ్యాప్తంగా టాప్16 ఫైనలిస్టొ ఎంపికైన ఆయనకు ఈ ఆహ్వానం దక్కటం గర్వకారణం.

## మృతుడికి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు

రాయపర్తి ప్రభాతవార్త జూలై 28 పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. గంగిశెట్టి వెంకటయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు రాయపర్తి మండలం,మైలారం గ్రామానికి చెందిన గంగిశెట్టి వెంకటయ్య ,అనారోగ్యంతో తొర్రూర్ పట్టణంలోని వారి నివాసంలో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి రాయపర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతియాదవ రెడ్డి, మండల నాయకులు ఉల్లెంగుల నర్సయ్య,చిర్ర మల్లయ్య,తుమ్మ భూపాల్ రెడ్డి,వరుపాటి రాజిరెడ్డి, పగిడిపల్లి భీమారెడ్డి,బొమ్మినేని రాజన్న,కోలా అనిల్,చిర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 2021 2025 పే స్కేలు వెంటనే విడుదల చేయాలి

జూలై 28, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ : పరకాల డిపో టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం రోజు పరకాల గౌడ సంఘం ఆవరణలో అత్యవసర సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, రీజనల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ 2021, 2025 పే స్కేలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి డిమాండ్ చేశారు. శివరాత్రి దుర్గయ్య మాట్లాడుతూ పరకాల డిపో గేటు వద్ద మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. బీసీ ఉద్యోగులందరూ తమ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విధి నిర్వహణలో భాగంగా ప్రయాణంలో ఒక ప్రయాణికుడి కి ప్రాణాలు కాపాడి సేవ చేసిన కండక్టర్ టి. శోభ,ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ కే ప్రభాకర్, సెక్రటరీ అల్లి భీమన్న, దేవేందర్, ఎం స్వప్న, పి రాధిక, పలువురు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

కాకుళమర్రి లక్ష్మణ్ బాబు.

*మంగపేట జూలై28, ప్రభాత వార్త.*

ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విబేధాలు లేవని ఎవరు పని చేసిన పార్టీ కోసమే అని ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటాము బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మంగపేట మండలంలోని గ్రామాల్లో ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విస్తృతంగా తిరిగారు . మంగపేట మండలంలో కొత్తమల్లూర్ గ్రామంలో ఇటీవల వేడినీళ్లు పడి ఒళ్ళు కాలిపోయిన వర్షిత (12) ను , మహిళా కార్యకర్త రాలు మాటూరి నిర్మల (37) ను, ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారినీ పరామర్శించి 5వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు, అనంతరం రాజుపేట గ్రామంలో నూతన లక్ష్మి నరసింహా లాడ్జ్ నీ ప్రారంభించరు, అదే విధంగా ములుగు యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ వారి నూతన గృహానికి వెళ్లి బడిశా నాగరమేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్క రించారు, లక్ష్మణ్ బాబు. ఆయన మాట్లాడుతూ పార్టీ లో విబేధాలు ఉన్నాయి అని కొంత మంది యూట్యూబ్ ఛానల్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు,



ములుగు జిల్లాలో ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసిగట్టుగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు, కొంతమంది యూట్యూబ్ ఛానల్ వాళ్లు, ప్రత్యర్థి పార్టీలు నాయకులు కలిసి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు, ములుగు జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని ప్రత్యర్థి పార్టీ నాయకులు కావాలని విభేదాలు సృష్టించాలని ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు కావున బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు నమ్మకండి అని అన్నారు, రాబోయే స్థానిక సంస్థలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామానికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని వివరించాలన్నారు, ఈ కార్య క్రమంలో పి ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ ,జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహా రావు, పిఎసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ , కాకులమర్రి ప్రదీప్ రావు తాటికృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు,, నూతిలకంటి ముకుందం, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ , సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, దంతానపల్లి నరేందర్, యలవర్తి శ్రీనివాస్,కర్రీ శ్రీను, నిమ్మగడ్డ ప్రవీణ్, రాజమల్ల సుకుమార్, గుండారాపు రమేష్, హుస్సేన్, రాజసాహెబ్, బడిశా నవీన్, రమేష్, కొమరం చంటి,, కుదురుపాక చిట్టిబాబు, తాడూరి రఘు , మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు, చదలవాడ సాంబశివరావు,ఎగ్గడి అర్జున్,రూప భద్రయ్య, మునిగెల సాంబులు,రొడ్డ సుదర్శన్, మహిళలు సరిత,కృష్ణవేణి, నాగ, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగెల నరేష్, కర్రీ రామ్మోహన్, గందం కిషోర్ , కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, అంజన్ రావు, ఎండి ముస్తఫా, వావిలాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు,

# మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడిగాలి పర్యటన

.మృతుల కుటుంబాలను పరామర్శించి

వారికి ఆర్థిక సహాయం.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

పైడాకులఅశోక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండల కేంద్రంలోని, తారకరామ కాలనీలో కాలినడకన ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ, మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటు కున్నారు. అనంతరం పసర గ్రామానికి చెందిన కంచెర్ల కృష్ణ ప్రసాద్,తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు. మండల కేంద్రానికి చెందిన సూదిరెడ్డి జయమ్మ తల్లి మరణించగా వారి కుటుంబాన్ని, జంపాల సత్యనారాయణ తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని, అక్కినేని సతీశ్ తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని, రక్తాని రాధాభాయ్ మనవడు అకస్మాత్తుగా ప్రమాదవ శాత్తు మరణించగా వారి కుటుంబాన్ని పరా మర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే తారకరామ కాలనీకి చెందిన కొత్తపల్లి నరేష్ గత కొద్దిరోజుల క్రితం నుండి బ్రెయిన్ స్ట్రోక్ వల్ల పక్షవాతం వచ్చి కోమాలో ఉన్నందున వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. గోవిందరావుపేట చెందిన నర్స్ ఆశ కి ఆరోగ్యం బాలేనందున వారిని కూడా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మందాడి వీరారెడ్డి కి ఆరోగ్యం క్షీణించగా వారిని పరామర్శించి వారికి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, చింత క్రాంతి, పులుగుజ్జు వెంకన్న, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, రామచంద్రపు వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన అనిల్ యాదవ్, మద్దాలి నాగమణి, సూరపనేని సాయిబాబు, కట్ల జనార్ధన్, గొంది కిరణ్, జక్కు రణదీప్, గుండె రమేష్, వాసం శ్రావణ్, కోట గణేష్, సింగపురం కృష్ణ, దాసరి సాహిత్, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాగారంలో వైన్ షాప్ ఏర్పాటు చేయాలి

ఎంపీడీవోకి గ్రామస్తుల వినతి..

**ప్రభాతవార్త వాజేడు** నాగారం గ్రామంలో వైన్ షాప్ ఏర్పాటు చేయాలని నాగారం జంగాలపల్లి గ్రామస్తులు ఎంపీడీవో శ్రీకాంత్, మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా నాగారం గ్రామపంచాయతీకి కేటాయించిన వైన్ షాపును వాజేడు గ్రామంలో నిర్వహిస్తున్నారని ఈసారి నాగారం గ్రామంలో గాని జంగాలపల్లి గ్రామంలో గాని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. వైన్ షాప్ వల్ల వచ్చే ఆదాయాన్ని కేవలం వాజేడు గ్రామంలోని అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారని మా గ్రామాలైన జంగాలపెల్లి, నాగారం ల అభివృద్ధికి వినియోగించడం లేదని వారు వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఎంపీడీవో శ్రీకాంత్ సమస్యను ఐటీడీఏ పి ఓ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచులు తల్లడి ఆదినారాయణ, బోదేబోయిన కృష్ణ, గౌరబోయిన శ్రీకాంత్, యాలం చంటి, కల్లూరి సతీష్, పిట్టల సత్యం, ఆలం సీతాలు తదితరులు ఉన్నారు



## నూతన సి.ఐ.ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సోమవారం పసర స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన పత్తిపల్లి దయాకర్ ని సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిసినవారు పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, గణపాక సుధాకర్, దాసరి సుధాకర్, జంపాల ప్రభాకర్, చింత క్రాంతి, కాడబోయిన రవి, దేపాక కృష్ణ,చాపల ఉమాదేవి,మద్దాలి నాగమణి, రామచంద్రపు వెంకటేశ్వర రావు, గుండెబోయిన నాగలక్ష్మి, చొప్పదండి వసంత, గొంది కిరణ్, నద్దునూరి రతన్, రెడ్డి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని జవహర్ నగర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు చదివే విద్యార్థినీ లకు హాస్టల్ సదుపాయం కలదని, ఐఐటీ నీట్ మరియు ఈఏపిసెట్ లాంటి పోటీ పరీక్షల కోసం ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడెమీ లాంటి ఆన్లైన్ కోర్స్ లను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం కృష్ణ తెలిపారు.

## బాల్యం పై భరోసా“

విద్యార్థుల మానసిక బలమే వారి భవిష్యత్తుకు పునాది

బాల్య వివాహల పట్ల విద్యార్థిని,

విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సమగ్ర అవగాహన కార్యక్రమం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** విద్యార్థుల మానసిక బలమే వారి భవిష్యత్తుకు పునాదని, బాల్య వివాహాల పట్ల, విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నేతృత్వంలో "బాల్యం పై భరోసా" అనే అవగాహన కార్యక్రమం జిల్లాలోని చల్వాయి మోడల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రత, ఆత్మవిశ్వాస అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదిగే విధంగా దేశానిర్దేశం చేసుకోవాలని, ఆమె పిల్లలకి సూచించారు. అలాగే ఈ పోటీ ప్రపంచం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య పట్ల ఒత్తిడి, భయం, ఆత్మవిశ్వాస లోపం, లైంగిక వివక్ష, మానసిక హింస వంటి సమస్యల పై కూడా విద్యార్థులు మానసికంగా బలంగా ఉండేందుకు అవసరమైన చిట్కాలు, నైపుణ్యాలు, మెరుగు పరుచుకోవాలి అని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు వివరించారు. అలాగే బాల్య వివాహాల పట్ల తప్పకుండా విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికల కైతే 18 సంవత్సరాలు పూర్తి కావడం బాలురకైతే 21 సంవత్సరం పూర్తి కావడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారంగా తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రత, ఆత్మవిశ్వాస అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదిగే విధంగా దేశానిర్దేశం చేసుకోవాలని ఆయన పిల్లలకి సూచించారు. ఈ పోటీ ప్రపంచం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య పట్ల ఒత్తిడి, భయం, ఆత్మవిశ్వాస లోపం, లైంగిక వివక్ష, మానసిక హింస వంటి సమస్యల పై కూడా విద్యార్థులు మానసికంగా బలంగా ఉండేందుకు అవసరమైన చిట్కాలు, నైపుణ్యాలు, మెరుగు పరుచుకోవాలి అని, ఈ కార్యక్రమం ద్వారా ఆయన పిల్లలకు వివరించారు. విద్యాహక్కు చట్టం బాల కార్మిక నిరోధక చట్టాల పట్ల కూడా విద్యార్థులకి అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అన్నారు, అలాగే మీకు ఏ ఆపద వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 24 గంటలు వారంలో ఏడు రోజులు మీకు అందుబాటులో ఉంటుంది అని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. విద్యార్థుల మానసిక బలమే వారి భవిష్యత్తుకు పునాది... అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి ప్రిన్సిపల్, సిబ్బంది , చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నరేష్ ,సఖి సెంటర్ సి ఏ దేవ్, స్వప్న , తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

**మండల వైద్యాధికారి డా.చీర్ల శ్రీకాంత్**

**విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.చీర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశానుసారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండలంలోని తెలంగాణ మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా.. ఈ వైద్య శిబిరంలో 22 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల పరిసరాలు, గదులు, వంటశాలలు, ఆహార పదార్థాలు మరియు కూరగాయల నిల్వలను ఆరోగ్య సిబ్బందితో పరిశీలించి ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, తేమ ఉండే ప్రదేశాలలో కూరగాయలను నిల్వ ఉంచకూడదని కళాశాల సిబ్బందికి సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది మరియు బాలికలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార, వ్యాయామ, మెడిటేషన్ ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య బోధన గావించారు. అనంతరం రామానుజాపూర్ గ్రామం చెంచుకాలనీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల రీజినల్ కోఆర్డినేటర్ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ వందన, పాలంపేట ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డా.భవ్య, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, పి హెచ్ ఎన్ శోభ, హెల్త్ సూపర్వైజర్ పుష్ప కుమారి, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, స్వప్న, ఆశాలు, కళాశాల అధ్యాపకులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగపడేలా వ్యక్తిగత పనులు

**ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**ఎంపీడీవో మూడు రాజు, ఎంపీవో మాలోత్ రాజు**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** రైతులకు ఉపయోగపడేలా కొన్ని వ్యక్తిగత పనులు అందుబాటులో ఉన్నాయని ఎంపీడీవో మూడు రాజు మరియు ఏపీవో మాలోత్ రాజు లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ మరియు ఇందిరా మహిళా శక్తిలో భాగంగా రైతులకు ఉపయోగపడే వ్యక్తిగత పనులపై ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని, ఈ 202526 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో సుస్థిర ఆస్తుల కల్పన జరగాలని, లబ్ధిదారులను గుర్తించి పనులు ఫీల్డ్ లో చేయించి, ఈ పనులు రైతులకు ఉపయోగపడేలా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గతంలో కమ్యూనిటీ పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేదని, ప్రస్తుతం వ్యక్తిగత పనులను ముందుగా చేయించాలని ఆదేశాలు వచ్చాయని అన్నారు. వెంకటాపూర్ మండలానికి ఈ ఆర్థిక సంవత్సరానికి పౌల్ట్రీ షెడ్స్ 10 యూనిట్లతో 100 నాటు కోడి పిల్లలతో రూ.85000, పశువుల షెడ్డు 40 యూనిట్లతో 3 పశువులు రూ.98000, గొర్రెలు, మేకల షెడ్డు 20 యూనిట్లతో రూ.98000, కొత్త బావి తవ్వకం 2 యూనిట్లతో రూ.300000, ఇంకుడు గుంతలు 200 యూనిట్లతో రూ.6500, అజోళ్ల పెంపకం 10 యూనిట్లతో రూ.20000, వెర్మి, నాడెపు కంపోస్ట్ పిట్స్ 10 యూనిట్లతో రూ.15000, ఎస్సీ, ఎస్టీ రైతులకు సేద్యంలో లేని భూమిలో అభివృద్ధి పనులు మరియు పండ్లతోటలు, అయిల్ ఫామ్ తోటలు 150 ఎకరాల వరకు మంజూరుకు అవకాశం ఉందని అన్నారు. ఈ పనులు కావాల్సిన రైతులు వెంటనే మీ గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా ఫీల్డ్ అసిస్టెంట్ లేదా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న రైతులు పూర్తి వివరాల కోసం ఎంపీడీవో రాజు 9281484905, ఏపీవో మాలోత్ రాజు 9281484774 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా.**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 28:** భారీ వర్షాలు వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా అన్నారు. మండలంలోని దొడ్ల కొండాయి బ్రిడ్జిని అధికారులతో కలిసి సోమవారం సంద˘ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలలో కురిసిన భారీ వర్షాల వల్ల వరద నీరు వచ్చే అవకాశం ఉందని జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున ఏ క్కడ కూడా ప్రాణ నష్టం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అనంతరం మండలంలోని రామన్నగూడెం గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు .అనంతరం ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించా లన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షి ంచాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియ జేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్ధ వంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100!! ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. అనంతరంఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## సిఐ ముత్యం రమేష్ మర్యాద పూర్వకంగా కలిసిన వెంకటాపురం మెడికల్ షాప్ యూనియన్



**వెంకటాపురం ప్రభాతవార్త:** వెంకటాపురం మండలం నూతన సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన ముత్యం రమేష్ ను వెంకటాపురం మండలం మెడికల్ షాప్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా మెడికల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బచ్చు.పూర్ణ చందర్రావు,.. వెంకటాపురం మండలం అధ్యక్షులు మట్ట.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, సహాయ కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షులు అంకారావు, నరహరి, మరియు సభ్యులైన, జోగారావు, వెంకటేశ్వర్లు, కిషోర్, రమేష్, జయసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వైద్యశాలను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 28:*



మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించి వైద్యశాల రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న స్టాఫ్ నర్స్ ను వివరాలను అడిగి తెలుసుకుని ప్రతిరోజు ఎంతమంది అసంక్రమిత వ్యాధుల నియంత్రణ క్లినిక్కు వస్తున్నారని వచ్చిన వారందరికీ మధుమేహము హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్ సంబంధించిన పరీక్షలన్నీ నిర్వహించాలని , క్యాన్సర్ రోగులలో బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సర్వైకల్ క్యాన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలని,వాటి వివరాలను ఎన్ సి డి పోర్టల్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. టైపు 1 మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇన్సులిన్ ఇంజక్షన్ ను ఇవ్వాలని నాలుగో విడత అసంక్రమిక వ్యాధుల నియంత్రణ స్క్రీనింగ్ పరీక్షలను వేగవంతం చేసి మన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*ప్రభాత వార్త వాజేడు*

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఏడ్జర్లపల్లి గ్రామానికి చెంది ఎక్కేబోయిన శేషమ్మ అనారోగ్యానికి గురై వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఇటీవల మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబానికి వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహన సంస్కారాల నిమిత్తం 7000 రూపాయలు ఆమె కుమార్తె అయిన స్వప్నకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకినబోయిన నరసింహారావు, చెన్నం మోహన్ రావు, ఎర్రకట్ల సుమన్, బట్టు బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**అర్హులందరికీ విడుతల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరి**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**



టేకుమట్ల జూలై 28 ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ హాయంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ మహిళ సాధికారితే లక్ష ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, లేక సంక్షేమ పథకాలు మహిళల పేరిట మంజూరు చేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నానని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10 లక్షల రూపాయలతో పాఠశాలలో మౌలిక వసతులకు శంకుస్థాపన, కలికోటపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గర్మిళ్లపల్లిలో, వెలిశాల, రామకృష్ణాపూర్ (వి) పెద్దంపల్లి, దుబ్యాల, గరిమిళ్ళపల్లి, కాల్వపల్లి, గిద్ద ముత్తారం గ్రామాలకు 151 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పాత్రలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అర్హులైన పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. గరిమెళ్ళపల్లి గ్రామంలో రాబోయే రోజుల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో గర్మిళ్లపల్లి మహిళలు అత్యధికంగా అభివృద్ధి చెందే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ పనిచేస్తుందని, కాలేశ్వరం పంపు ఆన్ చేయకపోతే బి ఆర్ఎస్ నేతలు నిరాహార దీక్షలు చేస్తామన్నడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందిస్తుంటే చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ తంతు అంతా దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉందని, గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్న వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి లోకి లాల్, టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి ్మ, ఎంపీడీవో జి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, నల్లబెల్లి విజేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, బండ రఘూత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ సోరుపాక స్వరూప సదానందం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, దొంతుల రమేష్, దాసారపు కుమారస్వామి, మద్దెల కుమార్ పాల్గొన్నారు.

## నైపుణ్యానికి నాణ్యతను అందించే కేంద్రాలు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో నైపుణ్యానికి నాణ్యతను అందించే కేంద్రాలు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాల అడ్మిషన్ల గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు యువత నైపుణ్యానికి నాణ్యతను అందిస్తూ, స్వయం ఉపాధి మరియు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన కేంద్రాలని తెలిపారు. ఈ కేంద్రాలు యువతకు ఉపాధికి అనుగుణంగా అత్యాధునిక శిక్షణను అందిస్తాయని, నైపుణ్యం వల్లే భవిష్యత్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువత జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 2025/26/27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ నూతన కోర్సులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఏటిసి, ఐటీఐలో ప్రవేశాలకు 10 వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉంటుందని తెలిపారు. ఈ కోర్సుల కాలవ్యవధి కోర్సులను బట్టి ఒకటి, రెండు సంవత్సరాలు ఉంటుందని అభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు 10వ తరగతి మార్కులు షీట్, ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఏటిసి భూపాలపల్లి కార్యాలయాన్ని కానీ 8985100563 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ ్మ, జిల్లా కమిటీ సభ్యులుజాయింట్ కమిషనర్ ఆఫ్ లెబర్ రాజేంద్రప్రసాద్, సహాయ కార్మిక అధికారి నారాయణ స్వామిలతో పాటు ఆర్డిఓ రవి, భూపాలపల్లి ఏటిసి ప్రిన్సిపాల్ జుమ్లా నాయిక్, భూపాలపల్లి, కాటారం, ఏటూరు నాగారం ప్రిన్సిపాల్‌లు శేఖర్, జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణిలో 59 దరఖాస్తుల స్వీకరణ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు 59 దరఖాస్తులను అందచేశారని తెలిపారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-బొప్పారం, గూడురు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు**

కాటారం, జూలై 28, ప్రభాతవార్త పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ధరి చేరవని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. సోమవారం కాటారం మండలంలోని బొప్పారం, గూడూరు గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డాక్టర్ శ్రీదేవి, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిణీ డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు జిల్లా ఎపిడమిక్ టీం రెండు గ్రామాలను సందర్శించినట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డ్రైడేల పట్ల అవగాహన కల్పిస్తూ దోమల పిచికారి మందు ఫైరోత్రిమ్ స్ప్రే చేయించినట్లు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే జ్వరం, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, కలరా లాంటి వ్యాధులు ధరి చేరవన్నారు. కావున ఎల్లప్పుడూ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు టి.రమేష్ కుమార్, సబ్ యూనిట్ అధికారి తలకోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, కాపర్తి రాజు, మహిళా హెల్త్ అసిస్టెంట్లు సుజాత, శ్యామల, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, శివ, సమ్మయ్య, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, స్వరూప, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






# విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పాత్రికేయులువిశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీంబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమనీ, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు.



ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానం గా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్ధాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు. పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిధులు ధ్రువపత్రాలను అందజేశారు. తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూ జే ఐ జే యు అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, డి పి ఆర్ ఓ అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు.

# బల్దియా ఆవరణ లో మొక్కలు నాటిన మేయర్

## మేయర్ జన్మదినం సందర్భం గా వన మహోత్సవ కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న బల్దియా కమిషనర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జన్మదినాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ సమీపం లో బల్దియా హార్టికల్చర్ ఆధ్వర్యం లో సోమవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు, అధికారులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణికు కమిషనర్ చాహత్ బాజ్ పాయి, బల్దియాలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, ఉన్నత అధికారులు అధికారులు, సిబ్బంది సోమవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్స్ లో పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు పల్లం పద్మరవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, గుండు చందన పూర్ణచందర్, బసవరాజు శిరీష శ్రీమాన్, పోషాల పద్మ స్వామి, మరుపల్ల రవి, జన్ను శిబారాణి అనిల్, సిరంగి సునీల్ కుమార్, ఈదురు అరుణ, తూర్పాటి సులోచన, జక్కుల రజిత, ఆడెపు స్వప్న, గుగులోత్ దివ్యరాణి, నల్ల స్వరూప రాణి, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, గుజ్జుల వసంత, ఇమ్మడి లోహిత తదితర కార్పొరేటర్లు, బల్దియా ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐసిసిసి సమన్వయంతో పారిశుద్య నిర్వహణ జరగాలి

## వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

## శానిటేషన్ ఐసిసిసి అధికారులు సిబ్బందితో సమావేశం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)సమన్వయం తో పారిశుద్య నిర్వహణ జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్, ఐసిసిసి అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కమర్షియల్ గార్బేజ్ కు సంబంధించి జవాన్లు రోజు వారిగా చేస్తున్న చేత్తకు సంబంధించిన సమాచారాన్ని ఐసిసిసి కి అందజేయాలని, బట్టల బజార్ ప్రాంతానికి



సంబంధించి సుమారు 40 మంది జవాన్లు విధులు నిర్వహిస్తున్నారని, రోజువారీగా వారు చెత్తను ఏ మేరకు సేకరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన జియో టాగింగ్ తో పాటు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే సమగ్ర సమాచారం సేకరించాలని, 4 వ డివిజన్ పరిధి లోని పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో నేషనల్ హైవే కు సంబంధించిన రోడ్డు సమస్యాత్మకంగా ఉందని, అట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అన్ని వాహనాలకు ట్రాకింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని, ఐసిసిసితో సమన్వయం చేసుకుంటూ ఏ వాహనం ఏ ప్రాంతంలో ఎంతసేపు పని చేసింది, ఎంత కలెక్ట్ చేసింది, సంబంధిత సమాచారం తెలుసుకోవాలని ట్రాకింగ్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడితే సంబంధిత డ్రైవర్ తో మాట్లాడడానికి వీలుగా నంబర్లు అందుబాటులో ఉండాలని, ఈ వాహనాలకు సంబంధించిన రోజు వారి డేటా అందజేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ కు సంబంధించి సుమారు 550 వాహనాలు పనిచేస్తున్నాయని ఇందుకు సంబంధించిన డ్రైవర్ల సమాచారం అందుబాటులో ఉందని ప్రతీ డ్రైవర్ ఎంత ఉత్పత్తిని సాధిస్తున్నారు సంబంధిత సమాచారాన్ని సేకరించాలని, 180 బ్లాక్ పాయింట్లకు సంబంధించి డ్రైనేజీలను జవాన్లు శుభ్రం చేయిస్తున్నారో లేదో చూడాలని చేయడానికి ముందు చేసిన తర్వాత సంబంధిత ఫోటోలను పంపించాలని వాటికి జియో ట్యాగ్ చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ గోల్కొండ శ్రీను ఐ టి మేనేజర్ రమేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఐ సి సి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో స్పాంజ్ పార్క్‌ల ఏర్పాటు తప్పనిసరి

## సిడిఏం ఏ డా.టి కే శ్రీదేవి మునిసిపల్ కమిషనర్ లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

## నగరం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పట్టణ ప్రాంతాల్లో స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు తప్పనిసరి అని సి డి ఏం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లు



అధికారులతో సిడి ఏం ఏ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరై స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు కు గల అవకాశాలను తెలియజేశారు. ఈ సందర్భం గా సి డి ఏం ఏ మాట్లాడుతూ స్పాంజ్ పార్కుల ఏర్పాటు చెన్నై నగరంలో విజయవంతం గా కొనసాగుతుందని భారీ వర్షాలు కురిసే క్రమంలో డ్రైనేజీల పైన పూర్తి భారం పడకుండా అందుకు అనుగుణంగా నిర్మించిన రీఛార్జ్ బోర్ వెల్స్ లోకి అట్టి నీటిని పంపించి నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాలు పెరగడానికి ఇవి దోహదం చేస్తాయని అన్నారు. నగరానికి కనీసం ఒక స్పాంజ్ పార్కు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భం గా కన్సల్టెంట్లు స్పాంజ్ పార్కు నిర్మాణానికి సంబంధించిన అంశాలను వివరించారు. స్పాంజ్ పార్కుల నిర్మాణానికి సంబంధించి మూడు రోజులలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సి డి ఎం ఏ కమిషనర్లు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు అవకాశం ఉందని ఇందుకోసం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్దేశిత గడువులో గా ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్, హెచ్ ఓ రమేష్ డి ఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు

**లబ్ధిదారులకు అధికారులు సహకరించాలి**

**ఆగస్టు 3నాటికీ క్షేత్ర స్థాయి నివేదిక అందించాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జన గామ :* ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని, అవిధంగా అధికారులు కృషి చేయాలనీ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని 7 మండలాల కు గాను 3500 ఇండ్లు కేటాయించగాజనగామ జిల్లాలోని 5 మండలాలలో 2486, హన్మకొండ జిల్లాలోని 2మండలాలలో 1014 ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలలోని ఇందిరమ్మ ఇల్లు ఫేజ్1, 2 లలో చేపట్టిన నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్ధిదారులును ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి సిద్ధంగా లేనివారికీ నోటీసులు ఇవ్వాలని, ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులకు వివరించాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పునాదిలో మట్టి నింపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానికంగా ఇసుక, మట్టి తరలించుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు అనుమతి ఇవ్వాలని అలాగే అక్రమంగా తరలింపుకు పాల్పడితే ఉపేక్షి ంచవద్దని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నియోజకవర్గంలో ఈ నెల 31వరకు 90శాతనికి పైగా గ్రౌండింగ్ కావాలని అన్నారు. కొంత మంది సాంక్షన్ ప్రొసీడింగ్ రాకముందే పునాది నిర్మాణం చేసుకున్నారని, వారికి సైతం బిల్లులు వచ్చే విధంగా అధికారులుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి లబ్ధిదారుడు ఇంటిని నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా ఇతరత్రా సమస్యలు రాకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షి ంచాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓ వెంకన్న, హౌసింగ్ పిడి లు, జనగామ మత్తు నాయక్, హన్మకొండ సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## ఎమ్మెల్యే కడియం ను కలిసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు

*రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :*



సోమవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాం బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ ఖిలాషాపురం స్కూల్ నుండి ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫోన్ చేసి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే బాల వికాస్ సహకారంతో స్కూల్ విజిట్ చేసి 200 మంది విద్యార్థుల కు సరిపడ వాటర్ ప్లాంట్ చేసే ఏర్పాటు చేస్తాముఅని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఆలేటి యాదవ రెడ్డి, ఏపిపిసి చైర్మన్ నీల స్వాతి, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎం. వీరన్న, జి.అంజన్న, కే.రాజమౌళి , ఎం.చంద్రమోహన్, పి.రవీందర్, పి.ఉదయ్, బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీబి రహిత జిల్లాగా కృషి చేయాలి

**న్యూట్రిషన్ కిట్ మంచి పోషకాహారం**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* టీబీ రహిత జిల్లాగా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సోమవారం ఐ ఎం ఎ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ క్షయ వ్యాధి రోగులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా హాజరై 50మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూటిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా కి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని, మన జిల్లాలో క్రిందట సంవత్సరం 1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని, 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1.20 లక్షల మందికి గాను 64,261 మందికి క్షయ వ్యాధి పరీక్షలు, ఎక్రే, ఎన్ ఎ ఎ టి, సివై టీబి పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అందులో 43 మందిని టీబీ వ్యాధిగ్రస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు. ఇట్టి న్యూట్రిషన్ కిట్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు. అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. లేనిఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారుతుందని, అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావు, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లవ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి**

*బచ్చన్నపేట, జూలై 28 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు లబ్ధిదారుడు కర్రే రవి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అన్ని గ్రామాలలో మొదలయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడత డబ్బులు జమ కావడం జరుగుతుందని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల జంపయ్య, వేణువందన కిష్టయ్య అల్వాల ఉప్పలయ్య ,కర్రే లక్ష్మయ్య, ఎద్దు పుల్లయ్య, గంధమల్లకిష్టయ్య ,మహేందర్, ఉపేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

**శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



*రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :* పరమశివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన శ్రావణమాసం మొదటి సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో శివ నామంతో మార్మోగింది. ఈ సందర్భంగా అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుంచి పుణ్య స్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూరెళ్ళ వేద కుమార్ దంపతులు, జనగామ వాస్తవ్యులు మంచేన హరీష్ కుమార్ కవిత దంపతులు స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. చింతకింది కృష్ణమూర్తి, రాజేశ్వరి దంపతులు, బచ్చు చిరంజీవి గుప్త, మూర్తుల లక్ష్మణ్, లింగయ్య, మంతెన ఉప్పలయ్య, కూరెళ్ళ వినయ్ కుమార్, గండికోట మహేందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ముందుగా 80మందికి అన్ని రకాల పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పగిలిని పెంకులు, సీసాలు, టైరుముక్కలు, కొబ్బరి చిప్పలు లేకుండా చూసుకోవాలన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, నంద, ఏఎన్ఎం. రజిత, సరిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశాలు నిర్వహాల సరిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి

*చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు.మండలంలోని జీడిగడ్డతండా గ్రామంలో ఆదివారం రాత్రి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు చెందిన 45 కుటుంబాలు రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. వారందరికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఘనత కేంద్రానిదన్నారు. ఇవే కాకుండా ఇండ్లు, ప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డులు, సీసీరోడ్లు, వీదిదీపాల ఏర్పాటుకు కేంద్రమే నిధులు ఇస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి గడ్డం అంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామ్‌చందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంకదువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్, కీసరి సాంబరాజు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, కందాల చంద్రమౌళి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త*

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన నానబోయిన రాములు, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవాం మృతుడి కుటుంబాన్ని కుమారుడు నానబోయిన రమేష్ కుటుంబాన్ని నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ నానబోయిన రాజ్‌కుమార్, పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నాయకులు, చింత యుగేందర్, అంబరి రమేష్, పాలడుగుల రాజు, బొడిగె బాలకృష్ణ, బొడిగె లక్ష్మణ్, మురహరి కుమారస్వామి, ఒలిగె శివాజి, ఒలిగె అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

*నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రైవేటు కళాశాల యాజమాన్యం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు వినతిపత్రం ఇచ్చారు. ఆదివారం నర్సంపేట డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా కవితను డివిజన్‌లోని ప్రైవేటు కళాశాలల యాజమాన్యం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు స్పందించిన కవిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఫీజు బకాయిల అంశాన్ని తీసుకుపోయి ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. కవితను కలిసిన వారిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం బాధ్యులు జీజుల సాగర్, తిరుపతి, గుంటుక రాజ్‌కుమార్, గుగులోతు యాకుబ్, అనిల్ తదితరులు ఉన్నారు.

## కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్‌ఫర్సన్‌కు ఘన సన్మానం

*కాటారం, జులై 28, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా నియమితులైన కాటారం పంతకాని తిరుమల –సమ్మయ్యను సోమవారం ఆదర్శ నగర్‌లోని వారి స్వగృహంలో కాటారం మండల కిరాణా వర్తక సంఘం సభ్యులు పూల బోకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ మాట్లాడుతూ..ముందుగా మార్కెట్ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల–సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కాటారంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని, గోదాంలను, ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని, వ్యవసాయ మార్కెట్ ఇంకా అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేయాలని కోరారు. కాటారం సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల రైతులకు ఉపయోగపడే విధంగా కాటారంలో కోల్డ్ స్టోరేజ్ ప్యాక్టరీలు ఏర్పాటు చేయాలని చైర్‌ఫర్సన్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్‌తో పాటు ప్రధాన కార్యదర్శి రత్న రవి, వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్ల రాజయ్య, వర్తక సంఘం సభ్యులు బీరెల్లి రమేష్, శాన్వి సూపర్ మార్కెట్ రాజు, వంశీ, అల్లాడి ఓం ప్రకాష్, అల్లాడి కిరణ్ కుమార్, రమేష్, దారం నంద కిషోర్, బాసాని రవి, ఎస్ మార్ట్ రవి, చిట్టూరి శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, ఉప్పల గోవర్ధన్, దారం నగేష్ కుమార్, సంతోషం ప్రవీణ్ రెడ్డి, శనిగరం మల్లారెడ్డి, చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్‌ఫర్సన్‌ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*



కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌గా నూతనంగా నియామకమైన పంతకాని తిరుమల– సమ్మయ్యను సోమవారం గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారికి కల్లుగీత సంఘం రాష్ట్ర కార్యదర్శి, దామరకుంట మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అరిగెల వెంకటరాజంలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సంపేట వార్త

## నేడు ఎంసిపిఐ(యు) రౌండ్ టేబుల్ సమావేశం

*నర్సంపేట, జులై 28, భ్రాతవార్త*



రైతాంగ ఉద్యమాలు– ఓంకార్ పాత్ర అనే అంశం మీద నేడు ఎంసిపిఐ(యు) రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సమావేశాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవైపు వ్యవసాయ రంగం రోజు రోజుకు నిర్వీర్యం అవుతున్న క్రమంలో వ్యవసాయ రంగన్ని కాపాడుకొని దేశాన్ని రక్షించుకోవాల్సిన తక్షణ బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఈ సమావేశానికి అందరు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025లో పథకాలు సాధించిన బాలాజీ విద్యార్థులు

*నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్–2025 పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు పథకాలు సాధించారు. వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహించారు. ఇట్టి పోటీలలో జిల్లా నుండి 10 పాఠశాలల నుండి 400 మంది అథ్లెట్స్ సీనియర్ అండర్ 12 సంవత్సరాలు, 10 సంవత్సరాల విభాగాలలో పాల్గొన్నారు. ఇట్టి పోటీలకు లక్నెపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్, జూనియర్ విభాగాలలో వివిధ ఈవెంట్‌లలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 17 మంది విద్యార్థినీ విద్యార్థులు మెడల్స్ సాధించారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమతో కూడిన పోటీలు క్రీడల వల్ల శారీరక దారుఢ్యమే కాకుండా మనసు ఏకాగ్రత, పట్టుదల చురుకుదనం ఉంటుందని, ఐక్యత కలుగుతుందని ఎన్నో విజయాలు సాధించగమని తెలిపారు. దేశం గర్వపడేలా మరెన్నో విజయాలు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త*

మండలంలోని శంకరంతండాలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోమవారం పరామర్శించారు. తండాకు చెందిన దారావత్ దేశ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మండల కార్యదర్శి భూక్య మోహన్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమారస్వామి, చీర అశోక్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, ప్రచార కార్యదర్శి చరణ్‌కుమార్, హనుమానాయక్, బాలునాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.



# కేటీఆర్ నువ్వో బచ్చా గానివి.. నీ పద్ధతి మార్చుకో

**పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా..**

**మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములు కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు**

**విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీస్తా..**

**త్వరలోనే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తా..**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



*భూపాలపల్లి, జూలై 28, ప్రభాతవార్త*

కేటీఆర్ నువ్వో బచ్చా గానివి.. నీ పద్ధతి మార్చుకో.., కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తివి నువ్వు మా(సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం)ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీ బీఆర్ఎస్ హయంలో కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా అని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను అప్పనంగా కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాటిచ్చి చేయలేదన్నారు. అదేవిధంగా, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం లాంటి ఎన్నో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం మీదన్నారు. భారతదేశంలో అబద్ధాలు పుట్టిందే కేసీఆర్, కేటీఆర్ ఇంట్లోనని అన్నారు. తనకు వ్యాపారాలే లేవని మాజీ ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీసి, పూర్తి వివరాలతో మీడియా ముందుకు త్వరలోనే వస్తానని ఎమ్మెల్యే అన్నారు. మీ పార్టీ(బీఆర్ఎస్) నేతలను, కార్యకర్తలను మేము(కాంగ్రెస్) వేధిస్తున్నామని అంటున్నారు. మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్ లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించింది మీరు కాదా అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ వాళ్లవి ఇసుక ర్యాలీలు జరుగుతున్నాయని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వడ్డేపల్లి(హన్మకొండ) జీఎంఆర్ కట్టడాలకు ఇసుకను అక్రమంగా మొరంచపల్లి బ్రిడ్జి వద్ద డంప్ చేసి హన్మకొండ, హైదరాబాద్, భూపాలపల్లి కి లారీలల్లో తరలించింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి పదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నేను ఎమ్మెల్యే గా ఉన్న 18 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తున్నందుకు అసూయ, ఈర్ష్య, కండ్లమంటతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాల పైన నా ఫోటోలు పెడితే, స్మశానవాటికల్లో సమాధుల పైన ఫోటోలు పెట్టుకున్నట్లు.. అని మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు నాలుగైదు వందల కోట్ల అభివృద్ధి పనులు చేశానని, అవన్నీ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఆ పనులు పూర్తి కాకపోతే వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు మాటలు మానుకుంటే బాగుంటుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పి, గుండు సున్నా వేసి విశ్రాంతినిచ్చారు. ఇప్పుడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, ఆ ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు పెద్ద గుండు సున్నా వేస్తారని ఎమ్మెల్యే అన్నారు.

# ఆర్టిసి డిఎం ఇందు కు చార్జీలపై వినతి పత్రం

*భూపాలపల్లి, జూలై 28, ప్రభాతవార్త*

బిజెపి అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఆర్టీసీ డిఎం ఇందుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ , గీస సంపత్ మాట్లాడుతూ కాటారం నుండి భూపాల్ పల్లి వరకు ఒక్క ప్రయాణికునికి 70 రూపాయల బస్ ఛార్జ్ తీసుకుంటున్నారని అన్నారు. కేవలం 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రయాణానికి 40 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా, అదనంగా 30 రూపాయలు ఎక్కువగా తీసుకుంటున్నారని అన్నారు ఆర్టీసీ చార్జీలు తగ్గించేంతవరకు దశలవారీగా పోరాటం చేస్తామని అన్నారు. గీస సంపత్ కుమార్, ఆజంనగర్ మాజీ సర్పంచ్ శ్యామ్, కోరే సుధాకర్, తోట రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# వ్యాన్ సౌకర్యం కల్పించాలని జియం ఆఫీస్ ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా

*భూపాలపల్లి, జూలై 28, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించాలని జి.ఎం కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సింగరేణి స్కూల్ విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించడంలో సింగరేణి అధికారులు విఫలం చెందారన్నారు. ఇప్పటికుడా స్కూల్ వ్యాన్ టెండర్లను పిలవకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం లేక దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ రావడం, ప్రైవేటు ఆటోలో డబ్బులు పెట్టుకొని ఇబ్బందులు ఎదుర్కొంటూ రావడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వాహనాల్లో స్కూలుకు వస్తున్న విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సింగరేణి పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని అవి వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం విద్యార్థుల పట్ల నిరక్ష ్యంల్ల వహిస్తే చూస్తూ ఉకోమని హెచ్చరించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ ఓ టు జి ఎం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్, మేడి శేఖర్, జంపాల పవన్ , శ్రీకాంత్, నవీన్, అక్షి త, వైష్ణవి, అనూష, నికిత సింగరేణి స్కూల్ విద్యార్థులు తదితరులు




## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉరి వేసుకుని ఒకరి మృతి

*చిట్యాల, జూలై 28 ప్రభాతవార్త:*



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన పెల్లి రవి ( 42) అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన పెల్లి రవి ఆదివారం ఇంటి ముందు వ్యక్తులను తిడుతుండగా భార్య కోమల రవిని ఇంట్లోకి తీసుకెళ్లి పిల్లలతో ఇంటి ముందు ఉన్న షెడ్ లో పడుకున్నట్లు చెప్పారు. కుమారుడు యశ్వంత్ కు మూత్రం రావడంతో తల్లి కోమలను నిద్ర నుండి లేపినట్లుగా చెప్పారు. సెల్ లైట్ కోసం ఇంట్లోకి వెళ్లి చూసేసరికి చున్నీతో ముడి వేసుకున్నట్లు చెప్పారు. కోమల పెద్దగా అరవడంతో చుట్టుపక్కల వ్యక్తులు వచ్చి చూసేసరికే అప్పటికే మృతి చెంది ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి తల్లి లింగమ్మ తన కుమారుడి మృత్యుగల కారణాలను తెలుసుకొని చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# టెండల్ సూపర్వైజర్ పోస్ట్ ఎంపికపై కార్మికుల ఆగ్రహం

*భూపాలపల్లి, జూలై 28, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని రెండు గనులలో టెండల్ సూపర్వైజర్ పోస్టులకు ఇటీవల అర్హత పరీక్ష నిర్వహించగా ఎంపిక విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయా గనులకు చెందిన కార్మికులు ఆరోపిస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1,6 గనులలో ఖాళీగా ఉన్న టెండల్ సూపర్వైజర్ పోస్టుల కోసం సింగరేణి యాజమాన్యం ఇటీవల ఇంటర్వ్యూ నిర్వహించింది. అదే రోజు ఎంపికైన అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా, నాలుగు రోజుల అనంతరం ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో కొంతమంది కార్మికులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి యాక్టింగ్ ప్రకారం టెండల్ సూపర్వైజర్ పోస్టును భర్తీ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇటీవల ఇంటర్వ్యూ నిర్వహించారు. టెండల్ సూపర్వైజర్ పోస్ట్ కోసం అర్హత లేని వారికి అధికారులు ఎంపిక చేసినట్లు కార్మికులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటివరకు నిర్వహించిన ఎంపిక ప్రక్రియను రద్దుచేసి, అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలని ఆయా గనులకు చెందిన కార్మికులు కోరుతున్నారు.

# ఎన్నికైన వారికి ఘన సన్మానం

*భూపాలపల్లి, జూలై28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో ఇటీవల ఎన్నికై పదవులు దక్కించుకున్న వారిని సోమవారం ఘనంగా సన్మానించారు. దికాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ అద్యక్షులుగా మేకల చంద్రయ్య, కోశాధికారిగా చిత్తారి రాకేష్, టిప్పర్ అసోసియేషన్ అద్యక్షులుగా రొడ్డ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల ప్రభాకర్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, గుమ్మడి ప్రదీప్, బండారి రమేష్, రవిపటేల్, నూనే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనినవత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లు అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన పుల్సాని రజిత, శశిరేఖలు తమ భూమి పి.ఒ.బిలో ఉందని దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన విద్యార్థులకు కార్పోరేట్ స్కూళ్లలో అడ్మిషన్‌లు ఇప్పించాలని సిఐటియు నాయకులు



కోరారు. నేరడ గ్రామానికి చెందిన రైతులు 1970-72లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నాటి ప్రభుత్వం సర్వే నెంబర్ 545/1 లో 4.14ఎకరాల భూమిని 47మందికి 14గుంటల చొప్పున ఇచ్చారని వాటికి సంబందించిన పట్టాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, రెవెన్యూ రికార్డుల్లో కూడా తమ పేర్లను తొలగించారని తమకు పట్టా ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు. ప్రజావాణిలో మొత్తం 169ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణిలో అధికారులు పురుషోత్తం, మధుసూదనరాజు, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్‌రావు, దేశిరాం, కృష్ణవేణి, శిరీష, వెంకటేశ్వర్లు, వీరన్న, యాదగిరి, మదన్‌మోహన్, సురేష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణపై అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై28,(ప్రభాతవార్త):



జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ, చికిత్స, అవగాహన కార్యక్రమాల పట్ల ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై క్వార్టర్లీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి పాజిటివ్ కేసుల వివరాలు, వారు పొందే సేవలు, ఆర్ట్ సెంటర్ల పనితీరు, టార్గెట్ గ్రూపులకు అందజేసే సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్దిష్ట గమ్యాల ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సారయ్య, మహేష్, రమేష్, లింక్ వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరిత మహోత్సవం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై28,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రామాస్ ఉర్దూ మీడియం స్కూల్లో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. వనమహోత్సవానికి ప్రజాహృదయం స్వచ్ఛంద సేవాసంస్థ మొక్కలను అందజేసింది. ఈ సందర్భంగా ఇషరత్ ఆరా మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటాలనే లక్ష్యంతో మొక్కలు నాటుతున్నామని, అప్పట్లో జనాభా తక్కువగా ఉండి చెట్లు అధికంగా ఉండడం ద్వారా ఆక్సిజన్ ఎక్కువగా వచ్చేదని అన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించకుంటే స్కూల్ పిల్లలు బ్యాగులు ఎలా మోస్తున్నారో భవిష్యత్తులో సిలిండర్‌లో పెట్టుకొని తిరుగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం వెంకటేశ్వరరావు, ప్రజాహృదయం స్వచ్ఛంద సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇష్రాత్ ఫర్హీన్, ఆసియా ఖాతున్, హబీబ, రుబ్బీనా ఫాతిమా, నిషాత్ ఫాతిమా, ఉపాధ్యాయులు స్వామి, అజిమోద్దీన్, రజిమోద్దీన్, రాజు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో నార్మల్ డెలివరీలు చేయాలి

**-డాక్టర్ ప్రవీణ్**

చిన్నగూడూరు,జూలై28,(ప్రభాతవార్త):



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టర్ ప్రవీణ్ అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నాగేంద్రకు అనే గర్భవతికి నార్మల్ ప్రసవం చేశారు. బాబుటీకాలు వేసి వారిని క్షేమంగా ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఉదయం 10గంటలకు పురిటినొప్పులతో ఆసుత్రికి రాగా అన్ని పరీక్షలు చేసి మధ్యాహ్నం 12గంటలకు నార్మల్ ప్రసవం చేసినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవాలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణి స్త్రీలు వచ్చి నిర్భయంగా ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ మాధవి, ఏఎన్ఎం భారతి, ఆశా జ్యోతి పాల్గొన్నారు.

## పత్తి రైతులు జాగ్రత్తలు పాటించాలి

చిన్నగూడూరు,జూలై28,(ప్రభాతవార్త):



ప్రస్తుతం వాతావరణం పొడిగా మారడంతో పత్తిపంటలో పీడపీడలు ఉధృతం అయ్యే అవకాశం ఉందని రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. సోమవారం రైతులతో కలసి పత్తిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తిపంటలో పిండినల్లి కనిపిస్తే ప్రొపెనోఫాస్ పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెనుబంక, తామర పురుగు, తెల్లదోమ, పచ్చదోమ కనిపిస్తే ధయామెథోక్సం పిచికారి చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎఈవో శిరీష, రైతులు ఉన్నారు.

## వార్త కథనానికి స్పందన

మహబూబాబాద్ టౌన్,జూలై28,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటిలో పరిధితో చెత్తచెదారం విపరీతంగా పెరుగడంతో ఈ నెల 28న వార్త పత్రికలో వచ్చిన 'ఎమ్మెల్యే ఇంటి పక్కనే ఇలా ఉంటే కాలనీల్లో పరిస్థితి ఎలా ఉంటుందో' అనే కథనానికి సంబందిత మున్సిపల్ అధికారులు స్పందించారు. సోమవారం మున్సిపల్ కార్మికులతో ఎమ్మెల్యే ఇంటి పక్కన, పట్టణంలోని పలు కాలనీల్లో చెత్తను జవాన్ శ్రీనివాస్ కార్మికులతో తొలగించి వేశారు. సైడ్ డ్రైనేజీల్లో కూడా మురికి చెత్తను తీయించి వేశారు. దీంతో ప్రజా సమస్యను ప్రభుత్వానికి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరించడంలో కృషిచేసిన వార్త పత్రిక విలేఖరి, స్పందించిన మున్సిపల్ జవాన్ శ్రీనివాస్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ పాఠశాలకు స్టేషనరీ పంపిణి

మహబూబాబాద్ టౌన్,జూలై28,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రామాస్ ప్రభుత్వ పాఠశాలలో అల్హాజ్ షేక్ దావూద్ స్మారకార్థం ఆయన మనవడు ఎం.డి అబ్దుల్ ఖద్దూస్ ఆధ్వర్యంలో సోమవారం స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జియావుద్దీన్ మాట్లాడుతూ షేక్ దావూద్ చేసిన సమాజ సేవను కొనియాడారు. అబ్దుల్ ఖద్దూర్ తన తాత స్మారకార్థం ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపటడంతో అతనికి కృతజ్ఞతలు తెలిపారు. దావూద్ అనేక తరాలకు ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ ఘని, అబ్దుల్ రహీం, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతకై పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమం

మహబూబాబాద్ టౌన్,జూలై28,(ప్రభాతవార్త):



ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించేలా పోలీస్‌శాఖ సోమవారం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సర్వయ్య, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్‌లు ఆటో రిక్షా డ్రైవర్‌లకు మై ఆటో ఈజ్ సేఫ్ అనే క్యూ.ఆర్ కోడ్ గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించి డ్రైవర్లకు స్టిక్కర్లను అందజేశారు. ఈ స్టిక్కర్‌ల ద్వారా ప్రయాణికులకు, మహిళలకు, పిల్లలకు, వృద్దులు సురక్షితంగా ప్రయాణం చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా డ్రైవర్ పూర్తి బయోడేటా, రిజిస్ట్రేషన్ వివరాలు, ఎమర్జెన్సీ కాల్, ఎస్.ఎం.ఎస్ ద్వారా తక్షణ సహాయం, ఆటో లైవ్ లోకేషన్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు పంపించే వ్యవస్థ, తప్పు బడిన డ్రైవర్‌పై తక్షణ ఫిర్యాదు చేసుకునే అవకాశం తదితర సౌకర్యాలు లభిస్తాయన్నారు. డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ భద్రత, బాధ్యత, సమాజం పట్ల కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ప్రశాంత్, అశోక్, డిటివో అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి

**-రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్ టౌన్,జూలై28,(ప్రభాతవార్త):



చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. సోమవారం కురవి మండలం నేరడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత, ప్రశాంతతకు భంగం కలిగిన అనంతరం చర్యలు తీసుకోవడం కన్నా, ఏ మాత్రం చట్టవ్యతిరేక కనిపించినా, అనుమానం వచ్చినా తక్షణమే సమాచారం ఇస్తే నష్టనివారణ చేయవచ్చని అన్నారు. పోలీస్‌శాఖకు ప్రజల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కురవి ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

### డివిజనల్ ఇంజనీర్ పి విజయ్

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 28



వినియోగదారులు, సిబ్బంది అప్రమత్తతోనే విద్యుత్ ప్రమాదాలు నివావరించ వచ్చని మహబూబాబాద్‌డివిజనల్ ఇంజనీర్ పి విజయ్ అన్నారు మండల కేంద్రంలోని రైతులు,మండల విద్యుత్ సిబ్బందితో కలిసి పొలం బాట కార్యక్రమం సోమవారం నిర్వహించారు అనంతరం పెద్ద బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో వారు మాట్లాడుతూ వానలు,ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీగలు తెగిపోవడం, సాగడం, స్తంభాలు విరిగితే సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు ఎవరికైనా విద్యుత్ తగిలితే విద్యుత్ ప్రసరించని వస్తువులతో మాత్రమే రక్షి ంచాలని వ్యవసాయ పొలాల వద్ద స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని సూచించారు ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏఈ కి సమాచారం అందించాలని విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా కృషి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏఈ రాజు,ఎల్ ఐ బోడ శ్రీను,ఎల్ ఎం యశ్వంత్, శ్రీనివాస్,ఏ ఎల్ ఎం వేణు,నవీన్ విద్యుత్ సిబ్బంది తో పాటు మండలం లోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు పోసి మరోవైపు వదిలేసిన సిసి రోడ్డు

### పట్టింపు లేని కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 28

అసలే మూలమలుపు ఏ రాత్రి ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలో తండా ప్రజలు మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్ళు రహదారి పై నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయి వివరాల్లోకి వెళితే మండలంలోని వీరారెడ్డిపల్లి తండా గ్రామం మీదుగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు మందకోడిగా సాగుతున్నాయని ఒకవైపు సిసి రోడ్డు పోసి 20 రోజులు కావస్తున్నా మరోవైపు సగభాగం సిసి రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో తండావాసులు మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఒక భాగం పోసి సగభాగం పోయకుండా వదిలేయడంతో తక్కువ వెడల్పు ఉన్న సిసి రోడ్డు గుండానే రెండు వైపులా ప్రయాణించాల్సిన వాహనాలు ఒకవైపు మాత్రమే రాకపోకలు సాగిస్తున్నాయి దీంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు మందకోడిగా సాగుతూ ఉండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యం ఉమ్మడి వరంగల్ జిల్లా వైపు వెళ్లే అనేక వాహనాలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాత్రి సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మండల ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగక ముందే తక్షణమే పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు




## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కమ్యూనిటీ హాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

చిట్యాల, జూలై 28 ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని చల్లగరిగ, కాల్వపల్లి, గిద్ద ముత్తారం గ్రామాలలో సోమవారం ఆయన పర్యటించారు. చల్లగరిగ గ్రామంలో బుడిగ జంగాల కులస్థులకు రూ 10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, చల్లగరిగా, గిద్ద ముత్తారం, కాల్వపల్లి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను మహిళలకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశాలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బి ఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో ప్రజా సంక్షే మాన్ని గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా పనిచేశారని మండిపడ్డారు. 8 లక్షల కోట్ల అప్పును ప్రజలపై మోపి దుర్మార్గమైన పాలనను అందించాలని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ల జాడేలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరుస్తున్నట్లు చెప్పారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేయించడం జరిగిందని పేర్కొ న్నారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తే , అభివృద్ధిని ఓర్వలేని కొంతమంది వ్యక్తులు తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండి పడ్డారు . ఎన్ని కుయుక్తులు పన్నిన నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోలేరని హెచ్చరించారు. లబ్ధిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మాజీ జెడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి, ఓం సమ్మయ్య, నాయకులు మెరుగు సంపత్, నందికొండ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పో పాలు , ఎంపిటిసి పప్పుల సంజీవ్ , జంపయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి, జూలై 28, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తమంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. సోమవారం జాగ్రుతి కళాబృందం వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మధ్యాహ్న పర్వతగిరి పోలీస్టేషన్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్‌బెట్టింగ్ గేమ్స్ కు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల భారీన పడవద్దని అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని రోడ్డు ప్రమాదాలు, డాయల్ 100 షీ టీమ్స్ ఈవ్‌టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరిస్తూ తల్లిదండ్రులు చెప్పిన మాట వినాలని సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేయాలని పలు అంశాలపై పోలీస్ జాగ్రుతి కళ్యాబృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి, అలాగే స్టూడెంట్స్ తో గంజాయి, మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎంఇవో, అధ్యాపక బృందం, కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం, ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ, నాగమణి, సభ్యులు, హెడ్‌కానిస్టేబుల్స్, విలియమ్స్, వెంకటేశ్వర్లు, పీసీ పూల్‌సింగ్, హెచ్‌జీఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, హైస్కూల్, కాలేజి విద్యార్థులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## వరి,పత్తి పంటల క్షేత్రపరిశీలన : ఎంఏఓ యాస్మీన్

నెల్లికుదురు,జూలై 28, ప్రభాతవార్త



ఇటీవల వర్షాలు కురిసిన రీత్యా రైతులు వేసుకున్న వరి,పత్తి పంట చేనుల్లో నీరు నిల్వ ఉండి పంటలకు నష్టం వాటిల్లకుండా ఉండేందుగాను నెల్లికుదురుతోపాటు మండలంలోని మునిగలవీడు గ్రామాల రైతుల పంటలను పరిశీలించి వాతావరణ ఆధారిత తగు సూచనలు,సలహాలు అందచేసినట్లు స్థానిక ఏఎంఓ ఎస్‌కె యాస్మీన్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...నీటి ముంపుకు గురైన నారుమడుల్లో మురుగు నీటిని తొలగించి,శుభ్రమైన నీటిని అందించాలని,ఇప్పటి వరకు నారుపోసుకోని రైతులు నేరుగా వరిలో వెదజల్లే పద్ధతి లేదా డ్రమ్ సీడర్ ద్వార వరిని వేయడం,స్వల్పకాలిక సన్న రకాలను ఎంచుకోవడం మంచిదన్నారు.వర్షాలు తగ్గిన తరువాత వడతెగులు సోకిన మొక్కల మొదల్ల వద్ద 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటర్ నీటికి కలిపి వారంవారం వ్యవదిలో 2సార్లు పిచుకారి చేయాలని,అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీకె ఒక్క కిలో ఎకరాకి లేదా 5మిలీటర్లు నానో యూరియా ఎకరాకి 2వందల లీటర్ నీటిలో కలిపి పిచుకారి చేపట్టి తగిన ఫలితాన్ని పొందవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు వల్లంల ప్రవీణ్,అడ్డగట్ల ప్రతిభలతోపాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎంజేయు డివిజన్ అధ్యక్షులుగా యాకాంతం

నెల్లికుదురు,జూలై 28, ప్రభాతవార్త



తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్(టిఎంజేయు)తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన చదల యాకాంతంను ఏకగ్రీవంగా నియమించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చంద శ్రీనివాస్,సహదేవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తాము తెలంగాణ మాల జర్నలిస్టుల హక్కులకోసం కృషిచేస్తామని,నియమకానికి సహకరించిన జిల్లా కార్యవర్గంతోపాటు గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## డాక్టర్ల సూచనలు పాటిస్తే వ్యాధుల నివారణ సాధ్యమే...

నర్సింహులపేట... నర్మెట, జూలై 28 ప్రభాతవార్త :

డాక్టర్ల సూచనలు పాటిస్తే సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల నివారణ సాధ్యమేనని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్యాం కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. నర్మెట గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన టిబి ముక్త్ భారత్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ తో పాటు పలు సూచనలు చేశారు. టీబీ, బీపీ, షుగర్, హెచ్ఐవి, హైపటైటిస్ బి .సి సుఖ వ్యాధులకు సకాలంలో పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని, వ్యాధుల నివారణ లో శుభ్రత ప్రధానమని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఎస్ టి ఎల్ ఎస్ విశ్వనాథ్, ఎస్టిఎస్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిక్షమయ్య, సూపర్వైజర్లు, ఆర్ఎం భాగ్య, పద్మావతి, హెచ్ ఏ వేణు, ఏఎన్ఎంలు సుల్తానా బేగం, గాదెర కరుణ, ఆశలు శ్యామల, చంద్రకళ, పాల్గొన్నారు.

# వరి నాట్లను పరిశీలించిన వ్యవసాయాధికారి



*గూడూరు, జూలై 28, ప్రభాతవార్త*

వరస వర్షాల నేపథ్యంలో మండలంలో వరి నాట్లు ఊపందుకున్నాయి. కాగా సోమవారం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన మండల వ్యవసాయాధికారి వరి నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేసారు. భారీ వర్షాల కారణంగా పొలంలో నిలిచిపోయిన మురుగు నీటిని వీలైనంతవరకు బయటకు తీయాలన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న పరస్థితుల్లో పంట పొలాల్లో పురగు, కలుపు మందుల పిచికారిని, పైపాటు ఎరువులను అందించే పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. వర్షం పడే సమయంలో రైతులే కాకుండా తమ వెంట పశువులతో చెట్ల కింద నిలబడవద్దన్నారు. రైతులు పచ్చిరొట్టుప ంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవాలని, ఆ సమయంలో 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్ వేస్తే అది తొందరగా కుళ్లిపోయే అవకాశం ఉంటుందన్నారు. వరిని వెదజల్లే పద్ధతిలో లేదా డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా సాగు చేసుకోవాలని, దీని వల్ల 10 నుండి 15 రోజుల ముందుగానే పంట చేతికొస్తుందన్నారు. విత్తనాలు కూడా ఎకరాన 12 కిలోలు మాత్రమే సరిపోతాయన్నారు. ప్రత్తి సాగు చేస్తున్న రైతులు కూడా ఈ భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని ప్రత్యేక యాజమాన్య పద్ధతులు చేపట్టాలని సూచించారు. వడ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున ఆ తెగులు సోకిన మొక్కల మెదళ్లలో 3 గ్రాముల కాపర్ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో రెండు మార్లు పోయాలన్నారు. పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె ఒక కిలో లేదా 500 ఎంఎల్ నానో యూరియా పిచికారి చేయాలని సూచించారు.

# పేదోడి సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం



*నాగారం జూలై 28 ప్రభాత వార్త*

ఎదోడి సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష ్యం అని తుంగతుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ లో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అన్నారు. నాడు ఇందిర గాంధీ నేడు రేవంత్ రెడ్డి లు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు అని కొనియాడారు. గత ప్రభుత్వ ప్రజా సంక్షేమాన్ని మరిచి భూ కబ్జాలు ఇసుక దోపిడీ లకు పాల్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరు ను భారత రాష్ట్ర సమితి గా ఎందుకు మార్చారో తెలంగాణ ప్రజలకు తెలియ జేయాలని డిమాండ్ చేశారు. నూతన రేషన్ కార్డులు 429 మంజూరు అయినాయి అని నాగారం మండల లో నూతనంగా 379 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినాయని తెలిపారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ మాట్లాడుతూ...రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికను పారదర్శంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారు లు సిద్ధార్థ యాదగిరి తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ సి ఎస్ చైర్మన్లు పాలపు చంద్రశేఖర్ గుడిపాటి సైదులు కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య సీనియర్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి నాతి వీరమల్లు ఎలమకంటి సోమయ్య కన్నెబోయిన వెంకట భిక్షం పసుపులేటి వెంకట్ రెడ్డి బండ గొర్ల జనార్ధన్ బయ్యం వెంకన్న రాం రెడ్డి ముకుందరెడ్డి ఆలకుంట్ల బాలకృష్ణ ఆకుల ప్రతాప్ వలి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కోళ్ల దానాల్లో ఇసుక దందా

## వార్త కథనానికి స్పందించ ని పోలీస్ అధికారులు జిల్లా అధికారులు

*ప్రభాత వార్త కేతేపల్లి జూలై 28*

కేతేపల్లి లో జోరుగా సాగుతున్న పశువుల కోళ్ల దాన ముడి సరుకుల కల్తీ కాదేది అనర్వం అన్న చందంగా మండల కేంద్రంలో పశువుల దానాకు వినియోగించే ముడి సర్కుల్లో కల్తీ జోరుగా సాగుతుంది, ఎలాంటి అనుమతులు లేకుండా 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట పోలీస్ స్టేషన్ సమీపంలో సాగుతున్న కల్తీ దందా అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది, ఈ కల్తీ వ్యవహారం పూర్వపలాలోకి వెళ్తే మండలంలో 65వ జాతీయ రహదారి ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఒకరు మండల సమీపంలోని మండల కేంద్రంలో మూతపడిన ఓ రైస్ మిల్లు రెండు సంవత్సరాల క్రితం అద్దెకి తీసుకున్నారు, తొలుత వానకాలం యాసంగి సీజన్లో ఇతర ప్రాంతాల నుంచి రైతుల వద్ద తడిసిన మక్కిన ధాన్యం ధర కన్నా తక్కువ కనుగోలు చేసి, ఆరబెట్టి దానిని మిల్లుకు తరలించి తౌడు, నూకలు, పరం, చేయించి పశువుల కోళ్ల దానాలకు ఎక్కువ ధరకు రైతులకు విక్రయించే వాళ్ళు, ఈ క్రమంలో కోళ్ల దాన తయారీదారులతో ఏర్పడిన పరిచయంతో వివిధ రైస్ మిల్లుల వద్ద, తౌడు చిరు బియ్యం, పరం నూకలు కొనుగోలు చేసి మిల్లు షెడ్యూల్లో నిలువ చేయడం, వీటిల్లో కీసర ప్రాంతం నుంచి తెప్పించిన సన్నని ఇసుకను కలిపి రాత్రికి రాత్రి బస్తాలలో నింపి వాహనా ల్లో రవాణా చేసుకుంటారు, ఇసుక కలిపిన దానా తిని పాడిగేదెలు ఆవులు ఇతర పశువులు దానాలోని అరగక తీవ్రమైన అనారోగ్యం భారీగాపడే ప్రమాదం ఉందని డాక్టర్లు చెబుతున్నారు, తతంగమంతా జరిగేటప్పుడు సదరు మధ్యవర్తి బిహారి గ్యాంగ్ తో ఆ పరిసరాలలో ఉండడు, వ్యవహారమంతా ఇతర రాష్ట్రాలకు చెందిన గుమస్తాలు కార్మికులే ఉంటారు, ఏడాదిగా ఈ అక్రమ వ్యవహారం నిర్వహిస్తున్న సదరు మధ్యవర్తి కనీసం గ్రామపంచాయతీ అనుమతి లేకపోవడం గమనార్వం, గ్రామంలో ఏ చిన్న వ్యాపారం నిర్వహించిన వివిధ వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు తెలిపేవారు, ఏకంగా ఓ రైస్ మిల్లు షెడ్యూల్లో ఇంత పెద్ద దందాలు సాగుతున్న పట్టించుకోవడం అధికారులు, పోలీసు యంత్రాంగం అంతరం ఏమిటో అనేక ప్రశ్నార్థకంగా మారింది, సంవత్సరం నుండి దందా సాగుతున్న పట్టించుకోని పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, కంటికి కనిపించకపోవడం చర్చనీయాంశం గా మారింది, అధికారులు స్పందించి వెంటనే కల్తీ ఇసుక దందాను, అరికట్టాలని ప్రజలు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.






## ఆదర్శ పాఠశాలను సందర్శించిన మార్కెట్ చైర్మన్

*కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త*



మండలంలోని కల్వల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను, వసతిగృహాన్ని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సోమవారం సందర్శించారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. విద్యార్థుల సమస్యల గురంచి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. త్వరలో భోజనశాల షెడ్డు ఏర్పాటు చేయించడంతో పాటు అన్ని వసతులు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రయత్నిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని కోరారు. ప్రిన్సిపాల్ నవీన్తో మాట్లాడి పలు సూచనలు చేసారు. ఆయన వెంట కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్రావు, బండారి దయాకర్ పాల్గొన్నారు.

## ట్రిపుల్ఐటికి ఎంపికైన విద్యార్థులకు అభినందన

*కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త*



మండలంలోని పెనుగొండ ఉన్నత పాఠశాల నుండి ట్రిపుల్ ఐటిలో అడ్మిషన్లు సాధించిన విద్యార్థులు స్నేహ, చాంద్సలాంలను ఆ పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈమేరకు సోమవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కాలేరు యాదగిరి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకన్న, కట్టయ్య, వీరస్వామి, ఉపాధ్యాయులు అంజయ్య, భాస్కర్, గురునాథరావు, హుసేన్, వెంకటగిరి, భీముడు, శ్రీనివాసరావు, మల్లేషం, కిషన్, వీరేందర్, భాగ్యలక్ష్మి, విజయచందర్ పాల్గొన్నారు.

## పాస్టర్స్ కమిటీ ఏర్పాటు

*కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త*

కేసముద్రం మండల పాస్టర్స్ అండ్ లీడర్స్ కమిటీని సోమవారం స్థానిక బిలీవర్స్ చర్చిలో ఎన్నుకున్నారు. చైర్మన్గా జాన్ మహబూబ్, అధ్యక్షుడిగా బనిశెట్టి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా పుల్లెంల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా డి లాల్సింగ్, సహాయ కార్యదర్శిగా వి జోసెఫ్, కోశాధికారిగా టి జాన్వెస్లీ, సలహాదారుగా ఇ డెవిడ్రాజు, బి విక్టర్పాల్లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ప్రపంచ శాంతి కొరకు, పాలకులు, ప్రజల క్షేమం కొరకు ప్రార్థనలు చేస్తూ అట్టడుగు వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

# పథకాల అమలు పక్కగా జరగాలి

**ప్రభుత్వ ఆదేశాలను**

**తప్పకుండా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతిష్టాత్మక పథకాల అమలులో అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పని చేస్తున్నారని, ఇదే స్ఫూర్తి తో ప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ పాటిస్తూ వివిధ అంశాలలో జిల్లా ప్రగతి బాగుండేలా కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణి అలాగే జిల్లాకు సంబంధించిన గ్రీవెన్స్ దరఖాస్తు ల పరిష్కారం లో పెండింగ్ ఉండవద్దన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను విచారించి ఇందుకు సంబందించిన సమాచారాన్ని దరఖాస్తు దారునికి తెలిపి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కాగా, ఈ రోజు సమస్యలపై గ్రీవెన్స్ లో 99 దరఖాస్తులను సమర్పించారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ ప్రాధాన్యత అంశాల పైన కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వర్షాకాల నేపథ్యంలో మండల స్పెషల్ అధికారులు అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా లో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చూడాలన్నారు. మండల తహసిల్దార్, పోలీస్, ఎంపీడీవో తదితర శాఖల అధికారులు సమావేశాలు పెట్టుకుని గత వర్షాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయలని, శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మున్సిపల్, గ్రామాల పరిధిలో ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ బాధితులు ఉన్నారని తెలిస్తే అక్కడికి డిఎంహెచ్వో, డిపిఓ, మున్సిపల్ కమిషనర్ వెంటనే వెళ్లి. వారికి మెరుగైన వైద్యం అందేలా చూసి మరొకరు జ్వరాల బారిన పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఓపి పేషంట్ కి టెస్టులు జరగాలని, వారు జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎక్కడైనా ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరు అనే విషయం తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పాఠశాలల తనిఖీలకు సంబంధించి మాట్లాడుతూప్రతి శుక్రవారం స్కూల్ డే గా పెట్టామని, స్పెషల్ అధికారులు వాళ్ళ మండలాల పరిధిలో గల పాఠశాలలను, రెసిడెన్షియల్ హాస్టల్ ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా, వంటకు ఎలాంటి కూరగాయలు వాడుతున్నారు, వంట సరుకుల నాణ్యతను పరిశీలించాలన్నారు. తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించేలా, అలాగే ఇతరత్రా వంట సరుకులు అన్ని ఫ్రెష్ గా ఉన్నవి మాత్రమే వాడుతున్నారా లేదా అని పర్యవేక్షి ంచాలన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, నిర్మాణాలన్ని అయిపోయే వరకు ఇలాగే వేగవంతంగా జరగెల నిరంతర మానటరింగ్ ఉండాలన్నారు. అలాగే యూరియా అమ్మకాల మీద రోజూ తనిఖీ లు చేస్తూ నిఘా పెట్టి ప్రతీ రోజూ నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, కలెక్టరెట్ తివీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో శ్రావణమాసం సందడి

## భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం జూలై 28 ప్రభాతవార్త*



శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సందడి వాతావరణం నెలకొంది..ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



## మహాజాతరకు మహర్దశ కలిగే

**నిర్వహన కింద రూ5 కోట్లునిధులు విడుదల**

**సీతక్క కృషితోనె నిధులు మంజూరి చేసిన ప్రభుత్వం**

**గతంలో ఎన్నడుకూడ ముందస్తు నిధులు రాలే**

*మేడారం ప్రభాతవార్త జూలై 28*



వచ్చే మహాజాతరకు (మేంటెన్స్) నిర్వహనకు గాను ప్రభుత్వం రూ 5 కోట్లనిధులను విడుదల చేశారు. సీతక్క ప్రత్యేక శ్రద్ధతీసుకోని సి ఎం దృష్టికి తీసుకెళ్లగా మెంటెన్స్ కింద ఆనిధులను ముందస్తుగా మంజూరిచేసి విడుదల చేసినట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులకు జాతరలో గెస్టౌజు లేదు. ప్రస్తుతం ఏదొక భవనంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అధికారులు ఇబ్బందులు పడుతున్నామని మంత్రిదృష్టికి తీసుకెళ్లారు. ఆశక కు గెస్టౌజునిర్మిస్తున్నారు. నిధులు మంజూరితో వారంలో భవనం నిర్మించుటకు భూమిపూజను చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జాతరకు తరలివస్తున్న వేలాదిమంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్, తాగునీరు పనులు చేపట్టనున్నారు. దేవాదాయ శాఖ ద్వారకొన్ని పనులుచేపట్టనున్నట్లు తెలిపారు. ఈ 5 కోట్లనిధులను భక్తులకు కావలసిన పనులకు, కేటాయించి పనులు రెండు,మూడురోజులలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడుకూడ ఏ ప్రభుత్వం మహాజాతరకు 5 నెలలముందుగా మేంటెన్స్ కిందనిధులను మంజూరిచేసిన దాఖలాలు లేవంటున్నారు. కాంగ్రేసుప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని చేస్తుందని మంత్రిసీతక్క తెలపడం అదృష్టంగా ఉందంటున్నారు. మహ జాతరకు మహర్దశ కలిగిందని భక్తులతొపాటు మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి, మండలపార్టి అద్యక్షుడు బొల్లుదేవేందర్ ముదిరాజ్, మేడారం మాజి ఎం పి టి సి బత్తినిరాజు ,సాకారసంఘం చైర్మెన్ పులి సంపత్, మాజి సర్పంచు ఇర్ప సునీల్ దొర హర్షంవ్యక్తం చేశారు. ఏ యె శాఖ పనులు చేపట్టేదో అందరు అప్రమత్తమై భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయవలసి ఉంటుంది.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**యూరియా అమ్మకాలు**

**పక్కాగా ఉండాలి**

**కొరత సృష్టిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం జనగాం మండలంలో ని ఓబుల్ కేశవపూర్ లోని పీహెచ్ సి ని కలెక్టర్ సందర్శించి.. ఏఎస్ సీ రిజిస్ట్రేషన్స్, ఎన్ సి డి పోర్టల్ అప్డేట్, చిన్న పిల్లల సీజనల్ వ్యాధులకు సంబందించిన మెడిసిన్స్ నిల్వ లని పరిశీలించారు. అనంతరం వైద్య అధికారులతో మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఈ డి డి కేసులను ఫాలోప్ చేయలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలన్నారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవల న్నారు. అనంతరం పీహెచ్సి ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును సందర్శించి ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాల రిజిస్టర్ లను పరిశీలించి అమ్మకాల వివరాలు సవివరంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అనవసరంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హాస్టల్ను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

*బచ్చన్నపేట, జూలై 28 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని మోడల్ బాలికల హాస్టల్ ను సోమవారం జనగామ జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపారాణి సందర్శించారు. వంట గదిని, స్టాకు రూంను, హాస్టల్ గదులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు పట్టుదలతో చదవాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కుక్స్ నువ్వుల ముద్దలు చేస్తుండగా ఆమె వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వంట గది చాలా బాగుందని కితాబు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సంప్, బోర్ దగ్గర పిచ్చి మొక్కలు పంచాయతీ సిబ్బందితో తొలగింప చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అదే విధంగా హాస్టల్ ఆవరణలో లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. చీకట్లో బాలికలు భయటకు వెల్లాలంటే భయాందోళనకు గురవుతారని అన్నారు. వెంటనే ఆ పనులు పూర్తి చేయాలన్నారు. హాస్టల్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమె వెంట డీఎల్పీవో వెంకట్రెడ్డి ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి అనిల్రాజ్, సౌజన్య, వార్డెన్ అన్నపూర్ణ, హెడ్కుక్ తేలుకంటి విజయ కుక్స్ సుశీల, కవిత, నైట్వాచ్మెన్ మోనిక తదితరులు పాల్గొన్నారు.